సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేజర్, గ్రూప్ లక్ష్యం ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను
లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో
అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో
పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, గ్రూప్ లక్ష్యం ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010


Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:194 శుక్రవారం ,5-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ఆంధ్ర లో అందరికి

# హెల్త్‌పాలసీ..






**విజయవాడ సెప్టెంబర్ 4 (లక్ష్యంన్యూస్)**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పౌరులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించనుంది. ఈ మేరకు మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ లభించింది. యూనివర్సల్ హెల్త్‌పాలసీని అంగీకరించారు. ఇందులో ఎన్టీఆర్ వైద్య సేవతోపాటు అన్ని కూడా ఇందులో ఇంక్లూడ్ అయ్యి ఉంటాయి. రాష్ట్రంలో తీసుకొచ్చే యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీ ఉంటుంది. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్య బీమా అందేలా కొత్త విధానం రూపకల్పన చేయనున్నారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలుకు నిర్ణయించారు. ఏఐ ఫోటోలు, వీడియోలు, ఫేక్ న్యూస్ తో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం ఎక్కువైపోయిందని ఏపీ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఫేక్ న్యూస్ కట్టడికి ప్రత్యేక చట్టం తీసుకు రావాలని నిర్ణయించింది. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు సీఎం మంత్రి వర్గ సమావేశంలో చర్చించారు. తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధివిధానాలపై చర్చించారు. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంత్రులు అనిత, నాదెండ్ల, అనగాని, పార్థసారథితో ఉపసంఘం ఏర్పాటు చేశాఉ. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనలను రూపొందించనున్నారు. తప్పుడు పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం చంద్రబాబు ఉపసంఘ సభ్యులకు సూచించారు.సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు పోస్టులు , మిస్ ఇన్ఫర్మేషన్‌ను నిరోధించకపోతే అనేక సమస్యలు వస్తాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు ప్రజలను తప్పుదారి పట్టించకుండా చేయడమే లక్ష్యంగా కొత్త చట్టం తేవాలని నిర్ణయించారు. ఇటీవల వైఎస్ఆర్‌సీపీ వంటి విపక్ష పార్టీలు సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపణలు ఉండటంతో, ప్రభుత్వం ఈ సమస్యపై తీవ్రంగా స్పందించింది. సమావేశంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని నిరోధించేందుకు తీసుకోవాల్సిన విధివిధానాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఫేక్ న్యూస్ ,డెరోగేటరీ పోస్టులు ప్రజలలో అభద్రతా భావాన్ని సృష్టిస్తు న్నాయని, ముఖ్యంగా మహిళలు , రాజకీయ నాయకులపై దాడులు పెరుగుతున్నాయని హోంమంత్రి అనిత్ పేర్కొన్నారు. ఇటువంటి పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని, ఇది రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడటానికి అవసరమని ఆమె తెలిపారు. ఇటీవల ఎరువుల కొరతపై వైఎస్ఆర్‌సీపీ ఫేక్ క్యాంపెయిన్ చేస్తోందని సీఎం ఖండించారు, ఇటువంటి ఫేక్ ప్రచారానికి కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఫేక్ పోస్టులు, ఫేక్ న్యూస్‌లు వైరల్ చేస్తే సెడిషన్ చార్జెస్ వంటి కఠిన శిక్షలు ఉండవచ్చని హోమ్ మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, ఎరువుల సరఫరా వంటి అంశాలపై వైఎస్ఆర్‌సీపీ ఫేక్ ప్రచారం చేస్తోందని టీడీపీ ఆరోపిస్తోంది. మొత్తంగా సోషల్ మీడియాలో రాజకీయ పార్టీలు నిర్వహించే సైన్యమే ఫేక్ పోస్టులు పెడుతోంది. వాటికి కంట్రోల్ చేయగలిగే చట్టం చేయగలరా అన్నది సందేహమే.

## ట్రంప్ వ్యవహారంపై

# రష్యా అధ్యక్షుడు ఘాటు వ్యాఖ్యలు..

**(చైనా నుంచి)**



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ట్రంప్ వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారత్, చైనాలకు మద్దతుగా నిలిచారు. ఈ 2 దేశాలను యూఎస్ ఆంక్షల పేరుతో బెదిరించలేదని అన్నారు.చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ అనంతరం మీడియాతో మాట్లాడిన పుతిన్.. ఆసియాలో రెండు అతిపెద్ద శక్తులను అణగదొక్కడానికి ట్రంప్ అడ్మినిస్ట్రేషన్, టారిఫ్‌లను సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. భారత్, చైనాలను అమెరికా తమ భాగస్వాములు అని చెబుతూనే, ఈ రెండు దేశాల నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని పుతిన్ అన్నారు. 150 కోట్ల జనాభా ఉన్న భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనాలకు వారి సొంత దేశీయ రాజకీయ యంత్రాంగాలు, చట్టాలు ఉన్నాయి. మీరు శిక్ష విధిస్తామంటే ఆ దేశాల నాయకత్వం ఎలా స్పందిస్తుందో ఆలోచించాలి" అని అమెరికా తీరును తీవ్రంగా విమర్శించారు. "వలసవాదం" కాలం ముగిసిందని, భాగస్వామ్య దేశాలపై ఇలాంటి పదాలను ఉపయోగించడం తగదని పుతిన్ హితవు పలికారు

## తురకపాలెంలోని మరణాల కారణాలపై

# సమగ్ర అధ్యయనం చేయాలి

- సర్వైలెన్స్' వ్యవస్థను పటిష్ఠం చేయాలి
- ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు
- తురకపాలెం మరణాలపై మంత్రి సమీక్ష

**విజయవాడ సెప్టెంబర్ 4 (లక్ష్యంన్యూస్)**



గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సాధారణ సరళికి భిన్నంగా జులై నుంచి సెప్టెంబరు 3వ తేదీ మధ్య 23 మరణాలు జరిగినప్పుడు.. అప్రమత్తం కావడంలో వెనకబడకూడదన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు తురకపాలెంలో మరణాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ రఘునందన్ లతో మంత్రి సమీక్ష జరిపారు.గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్యాబ్ నుంచి వచ్చే బాధితుల రక్త నమూనాల పరీక్షల ఫలితాలకు అనుగుణంగా త్వరలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రజలందరికీ కిడ్నీల పనితీరు పరీక్షలు, హెచ్బీఎ1సీ (షుగర్), బీపీ టెస్టులు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.తురకపాలెం ఘటన నేపథ్యంలో సర్వైలెన్స్ వ్యవస్థలో తగిన మార్పులు చేయాలన్నారు. సమాచార సేకరణలో లోపం ఉండకూడదన్నారు. తురకపాలెంలో ఎక్కువగా నమోదైన మరణాలను ముందుగా గమనించి, విశ్లేషించడంలో జాప్యం జరిగిందని అధికారులు మంత్రికి వివరణ ఇచ్చారు. ప్రస్తుత వ్యవస్థలో క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది మరణాల వివరాలు, తగు కారణాల విశ్లేషణకు చేపట్టే ఏర్పాటు లేనందున తగు సమయంలో పసిగట్టలేకపోయారని అధికారులు వివరించారు. సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మరణాల వివరాలు, కారణాల నమోదుకు చర్యలు చేపడతామన్నారు. తురకపాలెంలో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా గుర్తించిన అంశాలను మంత్రికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జి.రఘునందన్ వివరించారు. జులైలో 10, ఆగస్టులో 10, సెప్టెంబరు 3వ తేదీ వరకు ముగ్గురు ప్రాణాలు విడిచారన్నారు. తురకపాలెంలోని బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. తురకపాలెంలోని పరిస్థితులు అదుపులో ఉన్నాయని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు డీఎంఈ డాక్టర్ రఘునందన్ తో పాటు ఇతర వైద్యుల బృందం బుధవారం నాడు తురకపాలెం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

## కలెక్టర్లతో సిఎస్

# వీడియో సమావేశం.



**అమరావతి,4 సెప్టెంబరు (లక్ష్యంన్యూస్)**

మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, భుగర్భ జలాలు, పియం కుసుమ్,కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు,సోలార్/విండ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, స్వచ్ఛాంధ్ర అవార్డులు అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు.ఈసమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు,సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్,నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.అదే విధంగా రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్,పలువురు కలెక్టర్లు వర్చువల్ గా పాల్గొన్నారు.

## డీజే ముందు

# డ్యాన్స్ చేస్తూ మృతి

**విజయనగరం (లక్ష్యంన్యూస్)**

డీజే ముందు డ్యాన్స్ చేస్తూ మరో యువకుడు మృతి చెందాడు. ఈ విషాద ఘటన విజయనగరం జిల్లా బొబ్బాదిపేటలో చోటుచేసుకుంది. వినాయక నిమజ్జనం సందర్భంగా బొబ్బాది హరీశ్(22) అనే యువకుడు డీజే ముందు డ్యాన్స్ చేశాడు. ఆ శబ్దానికి తట్టుకోలేక గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి స్నేహితులు అతడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే యువకుడు చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# టీచర్లకు పవన్ గిఫ్ట్

**పిఠాపురం, సెప్టెంబర్ 4 (లక్ష్యంన్యూస్)**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఒకరోజు ముందుగానే ప్రారంభమయ్యాయి. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని పవన్ కల్యాణ్ తన నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ప్రత్యేక బహుమతులు పంపి వారిని గౌరవించారు.నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న సుమారు 2 వేల మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఈ కానుకలు అందజేశారు. మహిళా టీచర్లకు చీరలు, పురుషులకు ప్యాంటు-షర్టు క్లాత్‌లను బహుమతులుగా అందించారు.ఈ ఉదయాన్నే పవన్ కల్యాణ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల విద్యాశాఖ కార్యాలయాలకు చేరుకున్నాయి. అక్కడ ఈ బహుమతులను ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు పంపిణీ చేశాయి. తమ శాసనసభ్యుడు, డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కల్యాణ్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తమను గుర్తుంచుకుని కానుకలు పంపడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు.

# వర్మకు ఇద్దరు గన్‌మెన్‌లు



**కాకినాడ, సెప్టెంబర్ 4 (లక్ష్యంన్యూస్)**

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు ప్రభుత్వం భద్రత కల్పించింది. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబును మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ కలిశారు. ఈ సందర్భంగా సీఎంతో పలు విషయాలపై చర్చించారు. సీఎం చంద్రబాబును కలిసిన తర్వాత.. ఏపీ ప్రభుత్వం వర్మకు వ్యక్తిగత భద్రత కోసం ఇద్దరు గన్‌మెన్లను కేటాయించింది. వర్మకు క్యాబినెట్ హోదా పదవి కోసం 2024 ఎన్నికల తర్వాత నుంచి అనుచరులు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు గన్‌మెన్ల కేటాయింపుతో వర్మకు క్యాబినెట్ హోదా పదవి ప్రకటిస్తారని ప్రచారం జరుగుతోంది.కాగా.. గతంలో ఎస్‌వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ఆయన అనుచరులు అనుకున్నారు.. అయినా.. సమీకరణాల వల్ల ఆయనకు పదవి వరించలేదు.. ఆ తర్వాత కీలక బాధ్యతలు దక్కుతాయని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే.. వర్మకు ఇద్దరు గన్‌మెన్లను కేటాయించడంతో సర్వత్రా చర్చనీయాం శంగా మారింది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు కీలక పదవి దక్కబోతుందని ప్రచారం జరుగుతోంది.. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# పారదర్శకంగా పంపిణీ చేస్తున్నాం..

## -వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 4 (లక్ష్యంన్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తూ, ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా సమృద్ధిగా లభ్యమవుతుందని, తప్పుడు కథనాలు, మాటలు నమ్మొద్దని సూచించారు. యూరియా సరఫరా లో గత వైసిపి ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబాటులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు. గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ : ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచామని, మార్క్ ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుందన్నారు.

# ఫోన్‌లో పరామర్శించిన వైయస్ జగన్..

**తాడేపల్లి (లక్ష్యంన్యూస్) :**



ఏలూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నానిపై టీడీపీ గూండాల దాడి ఘటనను వైయస్ జగన్ తీవ్రంగా ఖండించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నానితో ఆయన ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. నాని ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. తనపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరులు, టీడీపీ గూండాలు ఎలా దాడిచేశారనేది కామిరెడ్డి నాని.. వైయస్ జగన్‌కు వివరించారు. తనపై దాడి తర్వాత చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళితే అక్కడకు కూడా వచ్చి దాడి చేశారని నాని చెప్పారు. ప్రశాంతమైన దెందులూరు నియోజకవర్గంలో ఈ తరహా దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో వైయస్ఆర్‌సీపీ నేతలను దారుణంగా ఇబ్బందులు పెట్టడంపై వైయస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## కుటుంబ రాజకీయాలు..

రాజకీయం.. దాని పేరే రాజకీయం. ఎన్నో యుగాలుగా ఈ రాజకీయం రాజ్యమేలుతూ వస్తోంది. ఆధిపత్యం కోసం.. అధికారం కోసం నడిచే సమరమే రాజకీయం. ప్రజలకు సేవ చేయాలనుకునేవారు రాజకీయాల్లోకి వస్తారు. కానీ ఒక్కొక్కరిది ఒక్కో మార్గం. మనుషులను, వ్యవస్థలను, చివరకు కుటుంబాలను అడ్డగోలుగా చీల్చేస్తుంది రాజకీయం. అలనాటి గాంధీ కుటుంబం నుంచి.. తాజాగా నేటి కేసీఆర్ కుటుంబం వరకు రాజకీయ చీలికలు కొనసాగుతూనే ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత సస్పెండ్ కావడంతో దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. తెలుగు నాట నందమూరి తారక రామారావు, చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబాల్లో సైతం చీలిక వచ్చిన విషయాన్ని ఎక్కువ మంది ప్రస్తావిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ కు దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఆ రెండు పార్టీలకు ఉమ్మడి ప్రత్యర్థి చంద్రబాబు. అపై కాంగ్రెస్ పార్టీ అంటే విపరీతమైన ద్వేషం. బిజెపి విషయంలో సరైన స్టాండ్ లేదు. తమ సొంత రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారన్న విమర్శ అటు కెసిఆర్, ఇటు జగన్మోహన్ రెడ్డి లపై ఉంది. ముందుగా కేసిఆర్ అధికారానికి దూరమయ్యారు. తరువాత జగన్మోహన్ రెడ్డి వంతు వచ్చింది. రాజకీయంగా ఇద్దరి పరిస్థితి గడ్డు స్థితిలో ఉంది. పైగా సమీప బంధువులు, కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అలా సొంత కుటుంబ సభ్యులే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నారు. అయితే తాజాగా తెలంగాణలో సొంత కుటుంబ సభ్యులపై విమర్శలు చేశారు కేసీఆర్ కుమార్తె కవిత. అయితే ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి సోదరి షర్మిల సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య భావ సారూప్యత కొనసాగుతోంది.తెలంగాణలో కెసిఆర్ కుమార్తె సొంత పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆమె అదే పార్టీకి చెందిన తమ సమీప బంధువు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో ఆమె పై సస్పెన్షన్ వేటు పడింది. ఆమె సైతం తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే గత కొంతకాలంగా ఆమె సొంత కుటుంబ సభ్యులపై విరుచుకుపడుతున్నారు. అయితే హరీష్ రావు తో పాటు సంతోష్ రావులపై విమర్శలు చేయడంతో ఆమె అసలు అజెండా బయటపడింది. వారిద్దరి కారణంగానే ఆమె గత కొద్ది రోజులుగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఏపీలో సైతం హరీష్ రావు మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవినాష్ రెడ్డి రూపంలో ప్రతి బంధకం ఏర్పడింది. తెలంగాణలో కెసిఆర్ ను అడ్డం పెట్టుకొని హరీష్ రావు భారీ అవినీతికి తెర తీసారని కవిత చెబుతున్నారు. అదే మాదిరిగా ఏపీలో సైతం అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని అడ్డం పెట్టుకొని హత్య రాజకీయాలకు పాల్పడ్డారని షర్మిల ఆరోపిస్తున్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రధాన నిందితుడని.. ఆయనను జగన్మోహన్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని 1995లో ప్రత్యేక పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీలో తిరుగుబాటు జరిగింది. చంద్రబాబు చేతిలోకి తెలుగుదేశం పార్టీ వచ్చింది. అయితే ఎన్టీఆర్ మరణానంతరం నందమూరి హరికృష్ణ టిడిపి నుంచి సస్పెండ్ అయ్యారు. ఏకంగా హరికృష్ణ చంద్రబాబు నాయకత్వాన్ని సవాల్ చేశారు. దీంతో ఆయనపై బహిష్కరణ వేటు పడింది. అటు తరువాత అన్న తెలుగుదేశం పార్టీని స్థాపించారు హరికృష్ణ. కానీ అనుకున్నంతగా సక్సెస్ కాలేకపోయారు. దీంతో తన పార్టీని తెలుగుదేశం పార్టీలో విలీనం చేయవలసి వచ్చింది.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఏపీలో అధికారంలోకి రావడంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అండదండగా నిలిచారు రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత షర్మిలకు తగినంత ప్రాధాన్యం దక్కలేదు. దీంతో ఆమె పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ అధ్యక్షురాలుగా మారారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డి పైనే కాలు దువ్వుతున్నారు.తెలంగాణ తెచ్చిన నేతగా గుర్తింపు పొందారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. తెలంగాణకు తొలిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు. రెండోసారి అధికారంలోకి వచ్చారు. కానీ 2023 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. అప్పటినుంచి ఆ పార్టీ సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇప్పుడు పార్టీ లైన్ దాటిన ఆయన కుమార్తె కవిత సస్పెన్షన్కు గురయ్యారు. కెసిఆర్ కుమార్తెగా, ఉద్యమ నాయకురాలిగా పార్టీలోకి వచ్చారు. గత కొన్ని రోజులుగా సొంత పార్టీపై, పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్లు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. తాజాగా హరీష్ రావు, సంతోష్ రావులపై కవిత చేసిన కామెంట్స్ దుమారానికి కారణం అయ్యాయి. దీంతో కెసిఆర్ ఆదేశాల మేరకు ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాజకీయాలను ప్రభావితం చేసిన నేతల కుటుంబాల్లో.. రాజకీయ చీలికలు సర్వసాధారణంగా మారాయి.తద్వారా కుటుంబ రాజకీయాల మూలంగానే రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు నష్టపోయాయి అన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ రాజకీయాలు మూలంగానే ప్రత్యర్థులకు అవి వరంగా మారాయి అని టాక్ వినిపిస్తోంది

## 4 కె పి ఎల్ 1శక్తి యాప్ పై విద్యార్థులకు అవగహన తెలుపుతున్న పోలీసులు.

### - శక్తి యాప్ పై అవగాహన.




**కర్లపాలెం సెప్టెంబర్ 4 లక్ష్యం న్యూస్.**
మండలం లోని పెదగొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శక్తి యాప్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై ఎస్ ఐ అనిత ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అందరూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన ఏర్పరచుకొని ఏమైనా సమస్య ఏర్పడి నప్పుడు బ్యానర్ లో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేస్తే సమస్య ను వెను వెంటనే పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పత్తిపాటి సుభాషిణి, ఉపాధ్యాయులు ఆదాం బి,శ్రీనివాసరావు, బాపూజీ రెడ్డి,వెంకటేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘోరం.. వృద్ధుడి పైనుంచి వెళ్లిన ఆర్ టీ సీ బస్సు

జగ్గయ్య పేటలో ఆర్ టీ సీ బస్సు ఢీకొని ముందు చక్రం, వెనుక చక్రం వెక్కి ఓ వృద్ధుడు మృతి చెందాడు కాగా ఆ ప్రమాద దృశ్యాలను పోలీసులు విడుదల చేశారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. బస్సు వృద్ధుడిని ఢీకొని అతడిపై నుంచి వెళ్లిన దృశ్యాలు గగుర్పాటును కలిగిస్తున్నాయి.మృతుడు వత్సవాయి మండలం భీమవరానికి చెందిన వ్యక్తిగా నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు




### ఉపాధ్యాయవృత్తికే వన్నె తెచ్చిన

# మహా మనిషి సర్వేపల్లి రాధాకృష్ణన్

### - నేడు ఆయన జయంతి మరియు జాతీయ ఉపాధ్యయ దినోత్సవం



వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్నతుడు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి.. స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. గురువులకే గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచారు ఆయన..సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 జన్మించి? ఏప్రిల్ 17, 1975 మరణించారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి కూడా. అంతేకాదు భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టినాడని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో(చైనా, పాకిస్తానులతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ 5-9-1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యాభ్యాసము ఎక్కువగా తిరుత్తణి మరియు తిరుపతిలోనే గడిచిపోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగుచోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందాడు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహము జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు కలిగారు.వీళ్లది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారిగా చేయమన్నారు. కానీ రాధాకృష్ణన్కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతిలోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ ఈయన చదువంతా ఉపకారవేతనాలతోనే సాగిపోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో ఆయన నేలను శుభ్రపరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రంలో ఎమ్మే పూర్తిచేసిన రాధాకృష్ణన్ ఇరవై ఏళ్ల వయసులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బోధకుడిగా చేరారు. ఆయన పాఠం చెప్పే తీరు విద్యార్థుల్లో ఎంతో ఆసక్తి కలిగించేది. ఆయన రోజులో 12 గంటలపాటు పుస్తకాలు చదువుతూనే ఉండేవారు. ఎన్నో విలువైన వ్యాసాలు, పరిశోధన పత్రాలను రాసేవారు. రాధాకృష్ణన్ మైసూర్ విశ్వవిద్యాలయం, కోల్కతా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పదవులు చేపట్టడమే కాదు, ఆంధ్రా యూనివర్సిటీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతి (వైస్ఛాన్స్లర్) గా పనిచేశారు. రష్యాలో భారత రాయబారిగా కూడా పనిచేశారు.ఆయన రాసిన 'ఇండియన్ ఫిలాసఫీ' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించారు. 'యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్'లో సభ్యుడిగా ఉండి మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు రాధాకృష్ణన్.1952లో మన మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962లో భారత రెండో రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు చేపట్టారు. 1954లో భారతరత్న పురస్కారం దక్కింది. అయినా ఏనాడూ ఆడంబరాలకు పోలేదు.రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగిచ్చేవారు.రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాదు, వారిపై ప్రేమాభిమానాలు చూపేవారు. ఆయన మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్గా వెళ్లేప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కుంటూ వెళ్లారట.రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టినరోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని ఆయన కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది

## మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలిపిన టిడిపి నాయకులు

### యండి ఇబ్రహీం ను ఘనంగా సత్కరించిన జవ్వాది

**మంగళగిరి సెప్టెంబర్ 04 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన టిడిపి సీనియర్ నాయకుడు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ను గురువారం



మంగళగిరి పట్టణంలోని ఎంఎస్ఎస్ భవన్ టిడిపి కార్యాలయంలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఇబ్రహీం ని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆయన, "ఇబ్రహీం నియామకం మైనారిటీలకు గర్వకారణం. ఆయన కృషి, పట్టుదలతో నియోజకవర్గ అభివృద్ధి మరింత బలపడుతుంది. మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషికి ఇది సరైన గుర్తింపు" అని అన్నారు. ఇబ్రహీం నియామకం టిడిపి బలోపేతానికి తోడ్పడుతుందనీ తెలియజేసారు...సత్కరించిన వారిలో ఏఎంసీ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు, మాదాల రమేష్ బాబు తదితరులు సత్కరించారు.

## ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో

### అంచెలు అంచెలుగా ఎదిగిన కామినేని సాయిబాబు.



**యడ్లపాడుసెప్టెంబర్ 4(లక్ష్యం న్యూస్):**
మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో ఒక సాధారణ వెనుకబడిన తరగతుల కులంలో జన్మించి తెలుగుదేశం పార్టీ మీద అభిమానంతో పార్టీలో చేరి మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ మండలంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోవుచు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న బీసీ నేత, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ కు సభ్యులుగా నియమితులవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా, అధికార ప్రతినిధిగా, యడ్లపాడు మండల జిల్లా పరిషత్ సభ్యునిగాపని చేసి మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన ఏ బాధ్యతను అయినా స్వీకరించి, ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న కామినేని సాయిబాబు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన పిలుపునందుకుని అందర్నీ సమన్వయపరచుకుంటూ మండలంలో పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తూ, పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మండల ప్రజల అభిమానాన్ని పొందారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అధికారులను సమన్వయపరచుకుంటూ మండలలో పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్న సాయిబాబు కు విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి రావడం పట్ల మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. సాయిబాబు మాట్లాడుతూ నాకు పదవి రావడానికి కృషిచేసిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు నియోజకవర్గంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు తెలిపారు. మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడతానని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు వెన్నెముకని, అలాంటి తెలుగుదేశం పార్టీలో బీసీని అయిన నన్ను గుర్తించి నాకు పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు నా జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## వైభవంగా వారాహి అమ్మవారి 16 రోజుల పండుగ వేడుకలు



**కొల్లిపర సెప్టెంబర్ 04 (లక్ష్యం న్యూస్)**
మండలంలో కుంచెవరం గ్రామంలో గత నెల ఆగస్టు 20వ తేదీన ప్రతిష్టింపబడిన వారాహీదేవి అమ్మవారి 16 రోజుల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) ఆధ్వర్యంలో వారాహి అమ్మవారికి ఆవుపాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజ్ఞానంద సరస్వతి వారాహి అమ్మవారి విశిష్టతను భక్తులకు వివరించారు. భక్త బృందాలచే భజన కార్యక్రమాలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాస బాబు, నాగమల్లేశ్వరి, పల్లపోతు మురళీమనోహర్ పసుపులేటి మాణిక్యారావు, సావిత్రి , శ్రీ వెంకటేశ్వర యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య, శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రు లయ్యారు.

## హృదయపూర్వక శుభాకాంక్షలు..



**కంచికచర్ల, సెప్టెంబర్ 4, 2025: (లక్ష్యంన్యూస్)**
కంచికచర్ల ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ గుత్తా వీర వెంకటరత్నం గారిని తెలుగుదేశం పార్టీ (తెదేపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారితో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, "గుత్తా వీర వెంకటరత్నం గారు మాటల మనిషి కాదు, చేతల మనిషి. ఆయనకు ఇచ్చిన ఏ కార్యక్రమాన్నైనా చాలా సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహిస్తారు. నాకు నచ్చే వ్యక్తులలో రత్నం గారు ఒకరు. ఆయన నాయకత్వంలో సహకార పరపతి సంఘం కంచికచర్ల ప్రాంతంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని నమ్మకం ఉంది" అని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు కూడా రత్నం గారి నిబద్ధత, సమాజ సేవా దృక్పథాన్ని కొనియాడారు. "కంచికచర్ల సహకార సంఘం అధ్యక్షుడిగా రత్నం గారు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పనిచేస్తారని ఆశిస్తున్నాము" అని ఆయన అన్నారు.ఈ సత్కార కార్యక్రమం కంచికచర్లలోని సహకార సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) కూటమి నేతలు, స్థానిక నాయకులు,సహకార సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గుత్తా వీర వెంకటరత్నం గారికి తమ శుభాకాంక్షలను తెలియజేశారు. గుత్తా వీర వెంకటరత్నం గారు తన ప్రమాణ స్వీకార ఉపన్యాసంలో, సహకార సంఘం ద్వారా రైతులు, సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి తనవంతు కృషి చేస్తానని, పారదర్శకమైన, సమర్థవంతమైన నిర్వహణతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.



మీట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో డైరెక్టర్ గా నియమితులైన ఇంటిమాల ప్రవీణాను తన స్వగృహం నందు కలసి పుష్ప గుత్యం ఇచ్చి శాలువా తో సత్కరించి, అభినందించిన ,రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల అధ్యక్షురాలు ఆచంట సునీత

# జగన్ తన పాలనలో రైతులకు చేసిన మోసం ఆకాశమంత..

## చేసిన సాయం గుప్పెడంత : ప్రత్తిపాటి

- రైతు భరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చిన ఘనుడు జగన్
- కట్ట యూరియా కోసం రైతులు ఆర్బీకేల వద్ద పడిగాపులు పడేలా చేశాడు
- గత ఎన్నికల్లో వైనాట్ 175 అన్న జగన్.. 2029 ఎన్నికల్లో వైనాట్ 11 అనడం ఖాయం : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 4(లక్ష్యంన్యూస్):** తన పాలనలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో రెండోస్థానంలో నిలిపిన ఘనుడు.... నేడు కూటమిప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని చెబుతుంటే నేలతల్లి సిగ్గుతో తలదించుకుంటోంది. రైతుభరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చి.. చిన్నచిన్న అవసరాలకు కూడా రైతుల్ని యాచించే స్థితి తీసుకొచ్చిన రైతు ద్రోహి జగన్. న్యాయంగా రైతులకు దక్కాల్సిన విత్తనాలు.. ఎరువులు..యంత్రపరికరాలు.. టార్పాలిన్లను కూడా వైసీపీనేతలు దారిమళ్లించి సొమ్ముచేసుకుంటున్నా జగన్ ఏనాడు నోరెత్తలేదు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతుల్ని వంచించింది జగన్ కాదా? రీసర్వే పేరుతో రైతులకు భూ సమస్యలు తీసుకొచ్చింది జగన్ కాదా? వైసీపీప్రభుత్వం సకాలంలో రైతులకు ఎరువులు అందించిందన్న జగన్ మాటలు పచ్చి అబద్ధాలు. ఆనాడు కట్టయూరియా కోసం రైతులు వైసీపీనేతల్ని బతిమాలుకుంటూ, ఆర్బీకేల వద్ద పడిగాపులు పడ్డారు. రైతుల్ని కూడా కుల..మత..ప్రాంతాల ప్రాతిపదికన విభజించిన కుహన రాజకీయనాయకుడు జగన్. ధాన్యం కొనుగోళ్లలో రైతుల్ని మోసగించి, ఆఖరికి వారికి చెల్లించాల్సిన డబ్బులు బకాయి పెడితే, కూటమిప్రభుత్వం వచ్చాక రూ.1674కోట్లు రైతులకు జమచేసింది వాస్తవం కాదా? కరువు మండలాల ప్రకటనలో కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి రైతుల్ని మోసం చేసిన ఘనత వైసీపీప్రభుత్వానిదే. పంటనష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వాలు అందించే ఫసల్ బీమా (పంటలబీమా) సొమ్మును జగన్ ప్రభుత్వం మూడేళ్లపాటు చెల్లించలేదని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పార్లమెంట్ లో చెప్పింది నిజం కాదా? జగన్ రైతులకు చేసిన మోసం ఆకాశమంత.. ఐదేళ్లల్లో వారికి చేసిన సాయం మాత్రం గుప్పెడంత.

**2029 ఎన్నికల్లో జగన్ కొత్త నినాదం వైనాట్ 11..**

జగన్ నరనరాన విద్వేషం... అణువణువూ అహంకారమే. అందుకే కూటమిప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు. నిత్యం తన అవినీతిమీడియాలో, పేటీఎమ్ బృందంతో ప్రజాప్రభుత్వంపై విషం చిమ్మకపోతే జగన్ కు మంచినీళ్లు కూడా మింగుడుపడదు. తన హయాంలో సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్.. నేడు ఏ ముఖం పెట్టుకొని చంద్రబాబు కష్టంతో పులివెందులకు చేరిన కృష్ణా జలాలకు హారతులిచ్చాడో తన నియోజకవర్గప్రజలకు సమాధానం చెప్పాలి. గతఎన్నికల్లో వైనాట్ 175 అన్న జగన్.. ఇప్పటికీ తన పద్ధతి.. విధానాలు మార్చుకోకుంటే 2029 ఎన్నికల్లో వైనాట్ 11 అనే కొత్తనినాదం ఎత్తుకోవడం ఖాయం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

## కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మంగళగిరి బ్రాంచ్ ఇంచార్జ్ పని తీరుపై

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఆగ్రహం



**మంగళగిరి సెప్టెంబర్ 04 ( లక్ష్యం న్యూస్)** మంగళగిరి గుంటూరు జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మంగళగిరి బ్రాంచ్ ఇంచార్జ్ పని తీరుపై వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న మంగళగిరి బ్రాంచ్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. రైతులకు యూరియా బస్తాలను సక్రమంగా అందించాలని, రైతుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని, పని తీరు మార్చుకోకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైతుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు.

# శుభాకాంక్షలు ..



**కంచికచర్ల, సెప్టెంబర్ 4, 2025:** కంచికచర్ల ప్రాథమిక సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన గుత్తా వీర వెంకటరత్నం తెలుగుదేశం పార్టీ (తెదేపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రత్నం నిబద్ధత, సమాజ సేవా దృక్పథాన్ని కొనియాడారు. "కంచికచర్ల సహకార సంఘం అధ్యక్షుడిగా రత్నం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పనిచేస్తారని ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ సత్కార కార్యక్రమం సహకార సంఘం కార్యాలయంలో జరిగింది.

# వ్యవసాయ మోటార్ విద్యుత్తు తీగలు చోరీ





**నాదెండ్లసెప్టెంబర్ 4(లక్ష్యం న్యూస్)** మండలం లోని సాతులూరు పొలాల్లో ఓ రైతుకు చెందిన వ్యవసాయ మోటార్ కరెంటు తీగలను చోరులు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. వజ్జా లింగయ్య అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమిలోని బోరు మోటారు విద్యుత్తు తీగలను బుధవారం రాత్రి దొంగలు అపహరించారు. సుమారు రూ. 6వేల విలువైన విద్యుత్తు తీగలను దొంగలించడంతో బాధిత రైతు లింగయ్య ఆవేదనకు గురైయ్యాడు. నాదెండ్ల, గణపవరం పొలాల్లో ఇటీవల ట్రాన్స్ ఫార్మర్లు, సోలార్ పరికరాలు చోరీకి గురై రైతులు పంటల సాగుకి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ చోరీ ఘటనపై పోలీసులు చర్య తీసుకొని, దొంగలను పట్టుకొని రైతులకు న్యాయం చేయాలని గ్రామీణులు కోరుతున్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎపి కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ జీడీమళ్ల సత్యవతి



**విజయవాడ : (లక్ష్యంన్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన తిరువూరు పట్టణ 16వ వార్డ్ కౌన్సిలర్ జీడీమళ్ల సత్యవతి గురువారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీడీమళ్ల సత్యవతి ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. తనకి పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపీ కేశినేని శివనాథ్ కు జీడీమళ్ల సత్యవతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా పార్లమెంట్ మహిళ కార్యనిర్వహక కార్యదర్శి నాదెళ్ల నాగమణి, తిరువూరు 16వ వార్డ్ ప్రెసిడెంట్ సుంకర పద్మలత, వార్డ్ ఇన్చార్జ్ సోమవరపు శ్రీనివాసరావు, నడిమి తిరువూరు పి.ఎస్.ఎ. సోసైటీ డైరెక్టర్ వెంకట నాగేశ్వరరావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**తెనాలి సెప్టెంబరు04(లక్ష్యం న్యూస్)** స్థానిక గాంధీనగర్ లోని షిరిడి సాయి వృద్ధాశ్రమం బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమంలో, స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నిరుపేదలకు శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలోగురువారం చదలవాడ వేణుగోపాలరావు నయనతార కుమారుడు చదలవాడ ఉమేష్ చంద్ర ఐఏఎస్ 26వ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యోగ కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతక్కి గ్రామంలో

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మంగళగిరి సెప్టెంబర్ 04 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** మంగళగిరి రూరల్ మండలంలోని నూతక్కి గ్రామం 72వ రేషన్ షాప్ వద్ద గురువారం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళగిరి రూరల్ బిజెపి అధ్యక్షులు మారెళ్ల సాంబశివరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అన్న నందమూరి తారక రామారావు కాలంలో కిలో రెండు రూపాయలకు బియ్యం ఇచ్చి తెలుగు వారందరికీ ఆప్తుడయ్యాడు. ఇప్పుడు కేజీ బియ్యం ధర 50 రూపాయలకి చేరిన తరుణంలోనూ దేశ ప్రజలందరికీ ఉచితంగా బియ్యం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల హృదయాలలో చోటు సంపాదించారు" అని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా దేశంలో ఎక్కడైనా రేషన్ పొందే అవకాశం కల్పించబడిందని, ప్రజలు పోషకాహార లోపం లేకుండా పోర్ట్‌ఫైడ్ రైస్ అందించడం ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పబలానికి నిదర్శనమని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు వల్లూరి పెదబాబు, టిడిపి సీనియర్ నాయకులు గోగుల రామిరెడ్డి, దగ్గుపాటి సురేష్, గ్రామ సర్వేయర్ మల్లికార్జునరావు, వెలివేల మహేష్ బాబు, షేక్ రజాక్, డిపో డీలర్ బోళ్ల శ్రీనివాసకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కామినేని సాయిబాబుకు అభినందనలు తెలియజేసిన మురుకుట్ల శ్రీధర్ కుమార్, మేడూరి ఆంజనేయులు



**యడ్లపాడు సెప్టెంబర్ 4 (లక్ష్యం న్యూస్):** మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలను అమలు చేస్తూ పార్టీ పట్ల అంకితభావం,విధేయత ,కష్టపడి పనిచేసేమనస్తత్వం,సమస్యలపట్లఅహగాహన, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఆధరబిమానలు పొందుతున్న మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా, కామినేని సాయిబాబు ను లింగారావుపాలెం గ్రామ సీనియర్ నాయకులు మురుకుట్ల శ్రీధర్ కుమార్ (బుజ్జి), తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడూరి ఆంజనేయులు, బోయపాలెం లోని ఆయన కార్యాలయంలో కలసి అభినందనలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు.

## అసాంఘిక శక్తులపై

# ఉక్కు పాదం మోపిన ఉమేష్ చంద్ర



**తెనాలి సెప్టెంబర్04(లక్ష్యం న్యూస్)** సమాజం కోసం విధి నిర్వహణలో ఉమేష్ చంద్ర చూపిన అంకితభావం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.ఉమేష్ చంద్ర వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక చెంచుపేటలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూహైదరాబాదులో మావోయిస్టులు దాడి చేసినప్పుడు వెన్ను చూపక పోరాట పటిమను ప్రదర్శించారని అన్నారు. ఆ మావోయిస్టుల దాడిలో అమరులయ్యారని ఆటువంటి నిజాయితీ కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసాంఘిక శక్తులపై ఉమేష్ చంద్ర ఉక్కు పాదం మోపారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉమేష్ చంద్ర సతీమణి, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, డీఎస్పీ జనార్ధన రావు, సిఐలు, ఎస్సైలు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**తెనాలి సెప్టెంబర్04(లక్ష్యం న్యూస్)** స్థానిక 23 వ వార్డు లోని చంద్రబాబు నాయుడు కాలనీలో పురపాల సంఘ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. షుగర్, బీపీ, మలేరియా, టైఫాయిడ్ వంటి రక్త పరీక్షలు నిర్వహించారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలుబు దగ్గు జ్వరం వంటివి వచ్చినప్పుడు వెంటనే వైద్యం సంప్రదించాలని డాక్టర్ మొవ్వ ఏసుబాబు సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు దోమల వల్ల వస్తాయి అని అందువలన ప్రజలు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సరోజిని, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వినియోగంపై అవగాహన కార్యక్రమం




**తెనాలి సెప్టెంబర్04(లక్ష్యం న్యూస్)** మాదకద్రవ్యాలు వినియోగంపై జరిగే పరిణామాలను, దుష్పరిణామాలను తెలియజేసేందుకు స్థానిక జే.యం.జే. కళాశాలలో హేపెన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాలు, హెచ్ఐవి, టి.బి. వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంతోష్, హెపెన్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ విజయలక్ష్మి, ఏఎన్ఎం సిహెచ్. అమ్మాజీ, నాగేంద్రమ్మ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేశునికి ప్రత్యేక పూజలు

# నిర్వహించిన ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి సెప్టెంబర్04(లక్ష్యం న్యూస్)** మండలంలోని కొలకలూరు గ్రామంలోని బీసీ కాలనీలో గత 25 సంవత్సరాల నుండి అబ్బయ్య అబ్బమ్మ పేరంటాల గౌడ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. 9వ రోజు గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉమ్మడి గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ బీసీ కాలనీలో ఉన్నవాళ్ళందరూ ఐక్యతతో ఎంతో సామరస్యంగా ఉత్సవాల నిర్వహించుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఇది చూస్తుంటే చాలా ముచ్చటగా ఉందన్నారు.అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పంది నారాయణ,పెద్దబాబు, వేముల సుమంత్, పంది నరేష్,హరికృష్ణ, ధర్మారావు,పంది శ్రీనివాస్, బత్తిన నరసింహారావు, పంది ప్రసాద్, ఎస్ కే అజీజ్,ఎస్ కే జిలాని, గ్రామ. తెలుగుదేశంపార్టీ,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఆర్థిక సాయం




**చిలకలూరిపేట సెప్టెంబర్4(లక్ష్యంన్యూస్):** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మానస అనే విద్యార్థినికి ఆర్థిక సహాయం అందింది. స్థానిక స్వచ్ఛంద సంస్థ ఆర్ ఆర్ హెచ్ డి ఎస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో, అమెరికాకు చెందిన ఎన్నారై ఎం. సుదేవ్ తరపున ఆ విద్యార్థినికి రూ. 10,000 నగదును అందజేశారు. మానస తండ్రి ఎం. రమేష్ ఈ మొత్తాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ ఆర్ హెచ్ డి ఎస్ సంస్థ సీఈవో పులిపాటి కెనడి మాట్లాడుతూ తమ సంస్థ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఐడీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ ఈ. మహేష్, అసిస్టెంట్ మేనేజర్ గోపికృష్ణ, విడుదల శంకర్రావు, విడుదల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాటి ఆనందరావును

# పరామర్శించిన బిజెపి నాయకులు...



**నాదెండ్ల సెప్టెంబర్ 4 (లక్ష్యం న్యూస్):** మండలం లోని గణపవరం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కంభంపాటి ఆనందరావు బైక్ యాక్సిడెంట్లో కాలు ప్యాక్చర్ అయి, నడవలేని స్థితిలో ఉన్నట్లు తెలుసుకొని, వారి ఇంటికి వెళ్లి జాగ్రత్తలు తెలిపి, వారి యోగక్షేమాలు తెలుసుకొని, వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని , వారికి పండ్లు మరియు ఆర్థిక సహాయం చేసిన బిజెపి నాయకులు ఆనందరావుకుభరోసా కల్పించరు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి, రూరల్ మండల మాజీ అధ్యక్షులు గోరంట్ల పిచ్చయ్య, నాదెండ్ల మండల కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు చేరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, బూత్ కమిటీ సభ్యుడు సంగారెడ్డి శ్రీనివాసరావు, తదితర నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ ని కలిసిన అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని .



**ఎన్టీఆర్ జిల్లా, గొల్లపూడి, 04.09.2025. (లక్ష్యంన్యూస్)** మైలవరం నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన జి.కొండూరుకు చెందిన విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని గారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారిని ఆమె గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను, ఆమె భర్త అంకెమ్ సురేష్ గారిని శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు పనిచేయాలని వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత లాటరీ టికెట్ల వ్యాపారాని కీ ఎవరి సహకారం ఉంది?....

# ఆ వ్యక్తి కీ రక్షణ శాఖ అండ దండలు ఉన్నాయా?..?...

- నిఘా వ్యవస్థ కు అతనికీ ఏమైనా సంబంధాలు ఉన్నాయా?.....
- ఆ వ్యక్తి కనుసన్నల్లో ఉండటమే ఈ వ్యాపారానికి ఊతమా...?
- కంచికచర్లకు చెందిన ఆ వ్యక్తిపై ఎందుకు చర్యలు లేవు?

**నందిగామ, కంచికచర్ల (లక్ష్యంన్యూస్)**

నందిగామ, కంచికచర్ల లో బహిరంగంగా లాటరీ టికెట్లు విక్రయిస్తున్న అతనిపై చర్యలు తీసుకునేందుకు ఎందుకు వెనుకాడుగు వేస్తున్నారు?.... .... లాటరీ మాఫియాకు అండగా ఉన్నా ఆ వ్యక్తులు ఎవరు ?నిషేధిత లాటరీ టికెట్లు వ్యాపారం నందిగామ, కంచికచర్ల మండలాల్లో జోరుగా సాగుతుందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.....టికెట్ కొనండి గిఫ్ట్ పట్టండి అనే చందంగా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్న........ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు రేకెత్తుతు న్నాయి............నేడు టిక్కెట్ కొంటె రేపు మీరు లక్షాధికారులే అంటు సామాన్యుల జేబులకు చిల్లులు కొడుతున్న ఆ వ్యాపారిపై నిఘా టీం పర్యవేక్షణ ఉన్న చర్యలు లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి....... సన్న, చిన్న కారు,కార్మిక వర్గాల ప్రజల బలహీనతను ఆసరాగా చేసుకుని రోజుకి లక్షల్లో అమ్మకాలు జరుపుతు లక్షలు గడిస్తున్న ఆ వ్యక్తి కీ అడ్డుకట్ట వేసే వారే లేరా?.... లక్షలు ఆశ చూపడం తో టికెట్లు కొంటున్న సామాన్యులు రోజు రోజుకి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా పరిస్థితి.... కంచిక చర్ల పట్టణానికి చెందిన ఈ వ్యాపారి కీ నాడు సైకిల్ మాత్రమే ఉండేది....తన వ్యాపారంనిఘా టీమ్ పర్యవేక్షణలో జరుగుతుండడంతో అతని వ్యాపారం కారు కు చేరింది..... కారులోనే బహిరంగ విక్రయాలు జరుపుతున్న అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి....రక్షణ శాఖ లో పని చేసే అధికారులకు, ప్రత్యేక అధికారులకు లక్షల్లో ముడుపులు అందుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.... నియోజకవర్గం లో నిషేధిత లాటరీ టికెట్లు ఇద్దరు బహిరంగంగా విక్రయలు జరుపుతున్నట్లు ప్రజలు బాహాటంగానే పేర్కొంటున్న చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు?...జోరుగా విక్రయాలు జరుగుతున్న అటు పోలీస్ శాఖ గాని ఇటు రెవెన్యూ శాఖగానీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు బాహాటంగానే పేర్కొంటున్నారు....కంచికచర్ల పట్టణానికి చెందిన ఈ వ్యాపారి గతంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవించేవాడు....లాటరీ టికెట్లు అమ్మకంతో ఏడాదిలోనే లక్షాధికారయ్యాని కంచికచర్ల కు చెందిన




వ్యక్తి..... లాటరీ టికెట్లు కొన్న మధ్యతరగతి ప్రజలు రోజురోజుకు అప్పుల్లో కూరుకుపోతూ మద్యానికి బానిసై తమ కుటుంబాలు చిత్రమైపోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.....ఇప్పటికైనా జిల్లా పోలీసు యంత్రాంగం స్పందించి నిషేదిత లాటరీ టికెట్లను విక్రయిస్తున్న ఆ ఇద్దరు వ్యాపారుల పై చర్యలు తీసుకొని సామాన్యు లను కాపాడాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు....

నిషేధిత లాటరీ టికెట్ల వ్యవహారంపై త్వరలో మరికొన్ని కథనాలు.....

# ఐఎఫ్ఆర్ -2026 నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి

**- నగర పరిధిలోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి**

**- సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 04 (లక్ష్యంన్యూస్)**

వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ మధ్యలో జరగనున్న ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) - 2026 నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని, ఇప్పటి నుంచే సంబంధిత పనులను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో ఐఎఫ్ఆర్ సమన్వయ కమిటీ సభ్యులైన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీ అజిత, కమాండర్ వై.కె. కిశోర్, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 - 20 వరకు ఐఎఫ్ఆర్ తో పాటు, మిలాన్ వేడుకలు కూడా జరుగుతాయని, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలని సూచించారు. రాష్ట్రపతి, దేశ ప్రధాని, ఇతర ప్రముఖులతో పాటు, సుమారు 135 దేశాల నుంచి ప్రతినిధులు ఐఎఫ్ఆర్ వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఎన్.హెచ్.ఏ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్ తదితర సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను నవంబర్ రెండో వారంలోపు పూర్తి చేయాలని నిర్దేశించారు. రోడ్లు, డ్రెయిన్లు, కాలువల ఆధునికీకరణ, ప్రస్తుతం పోర్టు రోడ్డులో మారుతీ జంక్షన్ వద్ద చేపడుతున్న వంతెన, కల్వర్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆయల్, గ్యాస్ పైప్ లైన్ల మార్పులు, కేబుళ్ల మార్పు, ఇతర ప్రక్రియలను ప్రణాళికాయుతంగా చేపట్టాలని చెప్పారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సీపీ పేర్కొన్నారు. సమావేశంలో ఇండియన్ నేవీ, పోలీసు, ఎన్.హెచ్.ఎ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్,






# ఉద్యోగి కుటుంబానికి చేయూత

**- రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేత**

**- సమాచార శాఖ కమిషనర్ దాతృత్వం**

**మంగళగిరి సెప్టెంబర్ 04 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఎన్ని కోట్ల ఆస్తులు ఉన్నా, సహాయం చేసే గుణం ఉండటమే అన్నింటికీ మించిన ఆస్తి అన్న చందాన సమాచార శాఖ కమిషనర్ చావలి సునీల్ దాతృత్వాన్ని మరో సారి.చాటుకున్నారు. సమాచార శాఖ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి చనిపోగా, సదరు ఉద్యోగి కుటుంబ దిన స్థితిని గమనించిన సమాచార కమిషనర్ స్పందించి, తన నెల వారి జీతం నుంచి రూ. లక్ష ఆర్థిక సహాయంగా అందజేశారు. వివరాల్లోకి వెళితే.. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పుల్లేటికూరు గ్రామానికి చెందిన బీరా రాముడు, సత్యవతి దంపతుల ఏకైక కుమారుడు బి. ధనరాజ్. మంగళగిరి మండలం చినకాకాని పరిధి జాతీయ రహదారి వెంబడి గల కార్యాలయంలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్నాడు.





దురదృష్టవశాత్తు 20 నవంబర్ 2024 న గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు.ఇతనికి 11 మే 2024 న శృతి తో వివాహం జరిగింది. ధనరాజ్ అకాల మరణ సమాయానికి అతని భార్య నాలుగు నెలల గర్భవతిగా ఉంది. అయితే ధనరాజ్ మరణించిన నాటి నుంచి వారి కుటుంబం ఆర్థికంగా వెనుకబడింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ దృష్టికి రావడంతో ఆయన ఛాంబర్ కు గురువారం ధనరాజ్ కుటుంబ సభ్యులను పిలిపించారు. మీడియా సమక్షంలో ధనరాజ్ కుటుంబానికి లక్ష రూపాయల నగదును సాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కమీషనర్ చావలి సునీల్ హామీ ఇచ్చారు.కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తన వద్ద పని చేసే డ్రైవర్ మృతి చెందగా ఆ డ్రైవర్ కుటుంబానికి చావలి సునీల్ రూ.4 లక్షలు సేకరించి ఆ నగదును బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే తరహాలో ప్రస్తుతం మరో ఉద్యోగి కుటుంబానికి సాయం అందించి ఆదుకొని అండగా నిలిచారు.

# ఎస్సీ ఎస్టీలకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి



మున్సిపల్ కమీషనర్ వేణుబాబుకు వినతి పత్రాన్ని అందిస్తున్న రైతు కూలీ సంఘం నాయకులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

ఎస్సీ ఎస్టీలకు బ్యాంకు రుణాలు ఇవ్వటం లేదని బహుజన రైతుకూలీ మహిళా సంఘం నాయకురాలు రాయపాటి జయమ్మ శుక్రవారం మున్సిపల్ కమీషనర్ వేణుబాబుకు వినతిపత్రాన్ని అందించారు. ఆర్థికంగా సామాజికంగా ఎస్సీ ఎస్టీ మహిళలు ఎదగటానికి కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్న నిధులను బ్యాంకు మేనేజర్లు ఇవ్వటం లేదని, యూనియన్ బ్యాంకు, ఎస్బిఐ, గోదావరి చైతన్య బ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లు సరైన సమాదానం ఇవ్వటం లేదని కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. నిరుపేద మహిళలకు కూడా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవించటానికి ఒక లక్ష రూపాయల నుండి 5 లక్షల వరకు ముద్ర పథకం, పిఎం ఈజిబి లోన్లు ఇవ్వాల్సివుండగా ఇవ్వటం లేదని ఈ విషయంపై పల్నాడు జిల్లా కలెక్టర్ బ్యాంకు మేనేజర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించామని నాయకుడు జెట్టిపాలెం వెంకటేష్ జాంబవరాజు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా నాయకులు రాయపాటి ప్రసాద్, పేరు వాళ్ళ పద్మ కుమారి, దాసరి అంజమ్మ, శ్రీరామ్ చెన్నమ్మ, వజ్రగిరి గంగమ్మ, జగన్నాథం అంజలి, వజ్రగిరి వీరమ్మలు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యం లో నేత్రదాన అవగాహన ర్యాలీని



**లక్ష్యం ప్రతినిధి పెందుర్తి సెప్టెంబర్ 04. (లక్ష్యంన్యూస్)**

విశాఖపట్నం : గత నెల ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 10, 2025 వరకు నిర్వహించబడుతున్న 40వ నేత్రదాన పక్షంలో భాగంగా, నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యం లో నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి ప్రభావవంతమైన అవగాహన ర్యాలీని నిర్వహించింది.ఈ ర్యాలీని కార్నియా విభాగాధిపతి డాక్టర్ నస్రిన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్కె. వేణుగోపాల్ జెండా ఊపి ప్రారంభించారు, వైద్యులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్ %ఒ% లైజన్) కె. బంగర్ రాజు విడుదల చేసిన ప్రకటన ప్రకారం. గోపాలపట్నం పెట్రోల్ బంక్ వద్ద ర్యాలీ ప్రారంభమై నాయుడుతోటలోని ప్రధాన ఆసుపత్రి వరకు కొనసాగింది.పాల్గొనేవారు నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను తెలిపే ప్లకార్డులను మోసుకెళ్లారు, ఇది దారి పొడవునా చూపరులు మరియు బాటసారుల దృష్టిని ఆకర్షించింది. ఈ చొరవ ప్రజలలో అవగాహనను విజయవంతంగా పెంచింది.ర్యాలీని నిర్వహించడానికి మద్దతు ఇచ్చినందుకు మరియు అనుమతి ఇచ్చినందుకు విశాఖపట్నం పోలీస్ డిపార్ట్మెంట్‌కు, ముఖ్యంగా వెస్ట్ ఎసిపి పృధ్వి రాజ్ మరియు గోపాలపట్నం సిఐ సన్యాసి నాయుడుకు శంకర్ ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

## ఎన్ఐఆర్ఎఫ్‌లో

# విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు

**చేబ్రోలు సెప్టెంబర్ 5( లక్ష్యం న్యూస్)::**

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ( ఎంహెచ్ఆర్డీ) గురువారం విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 80వ ర్యాంకు సాధించినట్లు తెలియజేసారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్సిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సమాజంలోని అన్ని రంగాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం వల్లే జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించామన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈ ర్యాంకును సాధించడానికి ముఖ్య కారణం వర్సిటీ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్, స్టూడెంట్స్‌నేనని పేర్కొన్నారు. యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించడానికి దేశంలోని ప్రముఖ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సంస్థలతో అవగాహన ఒప్పందాలను కూడా ఏర్పరుచుకున్నామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.




విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్

# ఉపాధ్యాయులు సమాజ పురోగతికి పునాది




ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్రఅని, సమాజ పురోగతికి పునాది వంటివారని మాచర్ల రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తుమ్మల సత్యప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డుల బహుకరణ కార్యక్రమం జరిగినది. ఉపాధ్యాయులు వీర్నాల కొండలు, షేక్ అలీంబి, ముళ్ళపూడి వెంకట సుబ్బారావు, అందుగుల రాజీవ్ రత్నకుమారిలకు నేషనల్ బిల్డర్ అవార్డులు అందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తుమ్మల సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, విద్యార్థులకు విలువలు, నైతికతను నేర్పించి, వారిని ఉత్తమ పౌరులుగా, నాయకులుగా మలుస్తారని, దేశం అభివృద్ధి చెందడానికి, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలోనూ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, రోటరీ క్లబ్ కోశాధికారి యనమదల వెంకట్రామయ్య , ప్రోగ్రాం కన్వీనర్ జేవీకెఎస్ ప్రసాద్ సభ్యులు డాక్టర్ రామకోటయ్య, నాగూర్ వలి, సిద్ధం రాజు, రామ్మూర్తి, శంకర్, సత్యనారాయణ, ఎస్. నరసింహారావు, చెరుకూరి నరసింహారావు, నాగార్జున రెడ్డి, పంతంగి నరసింహారావు, పంతంగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది.

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి : (లక్ష్యంన్యూస్)**

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం గణేష్ మండపాల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పట్టణ, మండల పరిధిలోని అనేక వినాయక విగ్రహాలు వద్ద పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. అన్నదాన కార్యక్రమాల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. ప్రతి ఏడాది కేశవరెడ్డి అనేక విగ్రహాల ఏర్పాటుకు, అన్నదాన కార్యక్రమాలకు లక్షల రూపాయలు విరాళంగా అందిస్తూంటారు. వినాయక చవితి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా స్థానిక శ్రీ సీతారామ గణేష్ సేవాకమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పల్నాడు జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు, టిడిపి నాయకులు కంభంపాటి అనిల్, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా వినాయకుని ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ నిర్వాహకులను అభినందించారు. పూజలు అనంతరం వినాయక విగ్రహాలు నిమజ్జనాలకు తరలివెళ్లాయి. విగ్రహాలను ట్రాక్టర్ల, లారీలపై ఎక్కించి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. డిజె, తీన్మార్లతో పురవీధులు హోరెత్తాయి. ఊరేగింపులో మహిళలు కోలాటాలు, కుర్రాళ్ళు డాన్సులతో అలరించారు. విగ్రహాల ఊరేగింపుతో పట్టణంలో సందడి ఏర్పడిరది. బాణాసంచా కాల్చుతూ ఉత్సాహంగా ఊరేగింపు జరిపారు. కార్యక్రమంలో గురవారెడ్డి, కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తిన పాటివాసవి దత్, నాగరాజు, చంద్ర పట్ల సాయి, వేముల భార్గవ్, ఓరుగంటి సతీష్ కుమార్, లక్ష్మణ్, డాక్టర్ విడేల హరీష్, అమ్మవారి దేవాలయ అధ్యక్షులు భవనాసి వెంకటేశ్వర్లు, పందిరి బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న టిడిపి నేత యెనుమల కేశవరెడ్డి

# మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన కట్టమూరీ సతీష్ బాబు.**



**మాచర్ల : సెప్టెంబర్ 04 గురువారం ( లక్ష్యం న్యూస్ )**

మాచర్ల పట్టణంలో బుధవారం రోజు టిడిపి కార్యకర్త గోపి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. కొద్దిరోజుల క్రితమే గోపి తల్లి మృతి చెందడంతో, మూడు రోజుల క్రితమే ఆమె పెద్ద కర్మ కార్యక్రమం పూర్తిచేసుకున్నారు. గత 15 రోజుల నుండి తల్లి మరణించిన కారణంతో మనస్థాపం చెంది అనారోగ్యంతో బుధవారం రోజు గోపి మృతి చెందాడు. సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న ఆర్యవైశ్య నాయకుడు కట్టమూరీ సతీష్ బాబు సహాయ సహకారాలతో మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు ఆధ్వర్యంలో మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు మరణించిన వ్యక్తి తమ్ముడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, షేక్ అబ్దుల్ షరీఫ్, బార్లపూడి మల్లికార్జునరావు, మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి : (లక్ష్యంన్యూస్)**

33/11కెవి శుద్ధ గుంతల సబ్ స్టేషన్ నుంచి వస్తున్నటువంటి 11కెవి శుద్ధ గుంతల ఫీడర్ నందు రెక్టిఫికేషన్ పనులు నిమిత్తము శుక్రవారం మాచర్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. శుద్ధ గుంతల, పిడబ్ల్యూడీ కాలనీ ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

# చంద్రంపాలెం గ్రామంలో కొలువుదీరిన భారీ గణనాధుని నిమజ్జనం తేదీలు మార్పు

– ఈ నెల 14వ తేదికి బదులుగా ఎల్లుండి 6వ తేది శనివారం నిమజ్జనం



**విశాఖపట్నం, మధురవాడ లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 4::**

చంద్రంపాలెం గ్రామంలో కొలువుదీరిన 41అడుగుల ఎత్తు గల భారీ గణనాధుని ఉత్సవాలు శివ నందన ప్రియ వినాయకుడు పేరుతో గత నెల 28 తేదీన చంద్రంపాలెం గ్రామంలో ప్రతిష్టించి ఈ నెల 14వ తేదిన నిమజ్జనం చేయడం కొరకు అందరూ నిర్ణయించుకొని ఉత్సవాలు ప్రారంభించారు, కాని అనివార్య కారణాలవల్ల ( చంద్రగ్రహణం కారణంగా ) పండితులు , పెద్దలు సలహా మేరకు 6వ తేది శనివారం సాయంత్రం నిమజ్జనం చేయడానికి నిర్ణయించారు, 6వ తేది నుండి 14 వ తేది వరకు ముందుగా ప్రకటించిన కార్యక్రమాలు రద్దు చేస్తు, కొన్ని కార్యక్రమాలు శుక్రవారం, శనివారాల్లో జరిపించడం జరుగుతుంది, 5వ తేదీ శుక్రవారం ఉదయం కుంకుమ పూజలు, మధ్యాహ్నం అన్నసంతర్పణ జరుగును,6వ తేది శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు అనుపు కార్యక్రమం మేళ తాళాలు, బాజా బజంత్రీలు, మహిళా కోలాటం, కర్రసాము తీన్ మార్ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రతిష్ఠ వినాయకుడు సంబరం భారీ ఊరేగింపుతో చంద్రంపాలెం గ్రామంలో అన్ని వీధులు తిరుగుతూ రుషికొండ బీచ్ నిమజ్జనం చేయడం జరుగుతుంది, అనంతరం రాత్రి 7:00 గంటలకు చంద్రంపాలెంలో వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాట జరుగును, అనంతరం భారీ గణనాధుని పాలతో అభిషేకం అనంతరం పవిత్ర జలాలతో స్వామి నిమజ్జనం ప్రతిష్టించిన చోటే నిమజ్జనం చేయడం జరుగుతుంది, అదే సమయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, స్టేజ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు శుక్రవారం, శనివారం రోజుల్లో జరుగు కార్యక్రమాల్లో పాల్గొని ఆ భారీ గణనాధుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వలసిందిగా కోరుచున్నాము, ఈ సమాచారం అందించిన వారు చంద్రంపాలెం పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు,

## జీవీఎంసీ స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం.

– నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులకు అభినందనలు తెలిపిన నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్.



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 4**

విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్పర్సన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో జివిఎంసి కమీషనరు కేతన్ గార్గ్ లతో కలిసి స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు.ముందుగా నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు నీలిమ కొణతాల, గంకల కవిత, దాడి వెంకట రామేశ్వరరావు, మొల్లి హేమలత, సేనాపతి వసంత, గేదల లావణ్య, మాదంశెట్టి చిన్నతల్లి, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు, మొల్లి ముత్యాలు, సాడి పద్మావతి లను నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నగరాభివృద్ధి కొరకు స్థాయి సంఘానికి వచ్చిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చర్చించి చర్యలు తీసుకోవాలని వారు స్థాయి సంఘం సభ్యులకు తెలిపారు.అనంతరం స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 198 అంశాలు పొందుపరచగా, స్థాయి సంఘం సభ్యులు వాటిని క్షుణ్ణంగా చర్చించిన పిదప 194 అంశాలు ఆమోదించగా 04 అంశాలు వాయిదా వేయడం జరిగిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి ఆశీలు వసూళ్లు , షాప్ రూముల అద్దెలు పొడిగింపులు తదితర అంశాలను, ప్రజా ఆరోగ్య విభాగానికి, నీటి సరఫరా, ఇంజినీరు విభాగానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు, ఉద్యోగుల సర్వీస్ కు సంబంధించి అంశాలను కూడా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు.ఈ సమావేశంలో ప్రధాన ఇంజినీరు పివివి సత్యనారాయణరాజు,ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి నరేష్ కుమార్, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, జోనల్ కమీషనర్లు, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయ వైద్యాధికార్లు, డిసిపిలు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరిపడా అందుబాటులో వుంది


– మాట్లాడుతున్న యార్డు చైర్మన్, మాజీ చైర్మన్లు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

రైతులకు అవసరమేరకు యూరియా అందుబాటులో వుందని మాచర్ల మార్కెట్యార్డు చైర్మన్ మల్లేశ్వరి మధుయాదవ్, మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావులు తెలిపారు. గురువారం మాచర్ల పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ లోని గోడౌన్లలో గల యూరియా నిల్వలను వారు పరిశీలించి మాట్లాడారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం 40% శాతం అదనంగా మన రాష్ట్రానికి యూరియా నిల్వలు రావడం జరిగిందని, ఎక్కడా కూడా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావలసినంత యూరియా అందుబాటులో ఉందని, ప్రతి గ్రామంలో కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. యూరియా కొరత ఉంది అని వైసీపీ నాయకులు చేసే కుట్రని రైతులు గమనించాలని, ప్రతిరోజు కూడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు యూరియా, ఎరువులు, యంత్ర పరికరాలు కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుందన్నారు. రైతులు కూడా అవసరం మేరకు మాత్రమే యూరియా కట్టలు తీసుకెళ్లి పొలాలకు వాడుకోవాలని సూచించారు.

## ఎంజీఎం మైదానంలో వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్"



**విశాఖపట్టణం లక్ష్యం ప్రతినిధి , సెప్టెంబర్ 04**

బీచ్ రోడ్లోని ఎంజీఎం మైదానంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పర్యాటక శాఖ, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5, 6, 7వ తేదీల్లో ఈ వంటల వేడుక జరుగుతుందని, ప్రముఖ స్టార్ హోటళ్లు భాగస్వామ్యం అవుతున్నాయని, 40 వరకు స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రామాణికమైన ఆంధ్రా రుచులు, ప్రపంచ వంటకాలు, సిగ్నేచర్ వంటకాల మిశ్రమాలతో కూడిన రకరకాల వంటకాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయన్నారు. విస్తృత శ్రేణి జాతీయ, అంతర్జాతీయ వంటకాలు, గోదావరి రుచులతో కూడిన ప్రత్యేకమైన భోజనాలు, ఆర్గానిక్ వంటకాలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం 6.00 నుంచి 10.00 గంటల వరకు ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందని, దీనిలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. తొలి రోజు సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా ఈ ఫుడ్ ఫెస్టివల్ అట్టహాసంగా ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రవేశం ఉచితమని, మూడు రోజుల పాటు జరిగే ఈ వంటకాల వేడుకల్లో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని ప్రకటన ద్వారా ఆయన పిలుపునిచ్చారు.

# దసరా మహోత్సవములు గురించి దేవాదాయ శాఖ మంత్రి సమీక్ష

**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్ 04 సెప్టెంబర్ 2025**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో దసరా మహోత్సవం 2025 ఏర్పాట్లపై ఈరోజు సాయంత్రం సమీక్ష జరిగింది.దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జమ్మిదొడ్డి మీటింగ్ హాల్లో సమావేశం జరిగింది. సమీక్షా సమావేశం లో నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, దేవస్థానం ఈవో శీనా నాయక్ మరియు తదితర అధికారులు పాల్గొన్నారు.ఉత్సవాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న చర్యలు, దసరా ఉత్సవాల్లో రద్దీ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణలో సాంకేతికత వినియోగంపై ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి సమీక్ష జరిపారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా భక్తుల సౌకర్యాలను మెరుగుపర్చే చర్యలు పై అధికారులు మంత్రి కి వివరించారు.సెప్టెంబరు 22 నుంచి ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది 11 రోజుల పాటు 11 అలంకారాలలో దుర్గమ్మ దర్శనమివ్వనున్నారు.ఈ దసరా లో కమాండ్ కంట్రోల్ రూమ్ కీలకం కావాలని,తిరుమల లో భక్తుల రద్దీ నియంత్రణ లో ఏ విధానం ఉందో అదే తరహా లో ఫాలో అవ్వడానికి ప్రయత్నం చేయాలని, భక్తులకు సరైన సమాచారం అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి రామనారాయణరెడ్డి ఆదేశించారు.మూలా నక్షత్రం రోజు ముఖ్యమంత్రి గారు పట్టు వస్త్రాలు సమర్పించడానికి



వస్తున్నారని అందిన సమాచారం ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళల సౌలభ్యం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం వలన మహిళా భక్తుల సంఖ్య పెరిగే సంఖ్య ఉందనీ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.దసరా ఉత్సవాల సమయంలోనే విజయవాడ ఉత్సవాలు నిర్వహిస్తుండటంతో భక్తుల సంఖ్య పెద్ద స్థాయిలో పెరుగుతుంది.ఈ సంఖ్య కు తగ్గట్టుగా అన్ని చర్యలు తీసుకుంటూఅన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు.త్వరలో రెవిన్యూ, దేవదాయ, హోమ్ మరియు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ముందుకు వెళతామని మంత్రి ప్రకటించారు.దసరా ఉత్సవాల్లో అన్ని శాఖల సమన్వయం అవసరమని, అధికారులు, సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ కీలకమని దేవదాయ శాఖ కమిషనర్ శ్రీ



కె. రామ చంద్ర మోహన్ అన్నారు.దేవస్థానం సిబ్బందికి అన్ని పనులపై అవగాహన ఉండాలని, 15 తేదీ లోపు అన్ని పనులు పూర్తి కావాలని,దేవదాయ శాఖ నుండి కావలసిన అన్ని అనుమతులు ఎప్పటికప్పుడు మంజూరు చేస్తున్నామని రామచంద్ర మోహన్ పేర్కొన్నారు.ఈ ఉత్సవాల్లో స్వచ్ఛంద సేవకుల పాత్ర కీలకం మని, వారికి శిక్షణ ఇచ్చి సేవల్లో వినియోగించుకోవాలని ఆదేశించారు.గతం కంటే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, భక్తుల అవసరాలకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నగరపోలీస్ కమిషనర్ శ్రీ రాజశేఖర్ బాబు అన్నారు.కొత్త హోల్డింగ్ ఏరియాలు, కంట్రోల్ రూమ్ వినియోగం, వెస్ట్ బైపాస్ వినియోగించుకొని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లుంది కమిషనర్ తెలిపారు.మీడియా, సోషల్ మీడియా ద్వారా భక్తులకు పూర్తి సమాచారం అందేలా చూస్తున్నమని పేర్కొన్నారు.

# రైతుకు అండగా నిలబడాలి

## పీఏసీఎస్ చైర్మన్లకు గంటా సూచన

**విశాఖపట్నంబిఆనందపురం,లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 4:**

పదవులకు వన్నె తెచ్చేలా రైతుకు అండగా నిలబడి మేలు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన బ్రాంచ్ ను గురువారం ప్రారంభించిన అనంతరం కొత్తగా నియమితులైన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముకైన రైతుకు ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వానికి భారం కాదు బాధ్యత అన్నారు. ఆర్థికంగా ఆదుకుంటూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతు కుటుంబాల్లో పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. రైతుకు సేవ చేసే అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల్లో రైతులకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని, మొదటి విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ఎరువుల లభ్యత విషయంలో ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎరువుల షాపుల వద్ద లాఠీఛార్జ్ చేయించిన



సంగతి మర్చిపోయి, విమర్శలు చేయడం గురివింద చందాన్ని గుర్తు చేస్తుందన్నారు. మామిడి, పొగాకు గిట్టుబాటు ధరల విషయాలను రాజకీయం చేయాలని చూసిన జగన్మోహన్ రెడ్డి అభాసుపాలయ్యారన్నారు. పాండ్రంగి అప్పలరాజు (ఆనందపురం), మొకర అప్పలనాయుడు (పద్మనాభం), గండ్రెడ్డి సోంబాబు (సొంట్యాం), పోతిన ప్రసాద్ (మధురవాడ), రౌతు నాగరాజు (వేములవలస), బర్నాల సత్య శ్రీనివాస్ (పాండ్రంగి), జుత్తాడ గణేష్ (గంధవరం), గుడ్డాల



ఎల్లయ్య (మజ్జివలస), కర్నీడి శ్రీరాములు (రెడ్డిపల్లి)లు పీఏసీఎస్ చైర్మన్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోన తాతారావు, సీఈఓ వర్మ, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, బి.ఆర్.బి. నాయుడు, తాత్రాజు అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, మీసాల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం డిఆర్డిఏ పిడి ఝాన్సీ రాణి

**దుర్గి సెప్టెంబర్ 04 (లక్ష్యం న్యూస్)**

మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు గత ప్రభుత్వ హయాంలో 127 మంది గ్రామాన్ని వదిలి ఇతర ప్రాంతాలలో జీవనం సాగించారు. అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వం హయాంలో తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నారు. దీంతో కాలనీ పెద్దలు మదర్ ఏసోబు ఏడుకొండలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయామని గ్రామంలో ఇల్లు శిథిలావస్థకు చేరాయని సమస్యలను విన్నవించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పట్లో వారికి ప్రతి కుటుంబానికి ఎకరం పొలం ఇండ్ల స్థలం ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా ప్రతి కుటుంబానికి జీవనో పాది కోసం మూడు గేదెలను ఇప్పించేందుకు హామీ ఇచ్చారని చెప్పారు. గ్రామంలో ఇంతవరకు తమకు అధికారులు మౌలిక వసతులు కల్పించలేదని వీధిలైట్లు త్రాగునీటి వసతి కల్పించలేదని ముఖ్యంగా చంద్రబాబు ఇచ్చిన హామీలను అధికారులు నెరవేర్చాలని డిఆర్డిఏ పిడి ఝాన్సీ రాణి కి గ్రామస్థులు వేడుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె ఎస్సీ కాలనీలో కాలనీవాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను విన్నారు. గ్రామస్తులు పెన్షన్లు పొలం ఇండ్ల స్థలాలు ఇప్పించాలని బ్యాంకు రుణాలు ఇప్పించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు సమస్యను ఆయా శాఖ అధికారులకు అందజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళతానని తెలియజేశారు. అనంతరం కాలనీలోని గృహాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మహిళలు ఒక వేటు దూరములో ఒక వాగు నీరు వస్తున్న తమకు తాగునీటి



కష్టాలు పడుతున్నామని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, ఉపాధి ఏపీవో మల్లికార్జున్, వెలుగు ఏపిఎం రంగారెడ్డి, హౌసింగ్ ఏఈ రాణి మరియు వెలుగు సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన సిసిఎస్ ఎస్సై పిల్లా రమేష్

## –అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్.



**అనకాపల్లి లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 4:**

అనకాపల్లి జిల్లా సిసిఎస్లో ఎస్సైగా విధులు నిర్వహించిన పిల్లా రమేష్ (2009 బ్యాచ్) ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ కొత్త హోదాకు తగ్గ స్టార్ను అలంకరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.,."నేరాల నిరోధక చర్యల్లో, కేసుల ఛేదనలో, నేరస్థుల పట్టుబడటంలో రమేష్ కృషి విశేషమైనది. ఆయన నిజాయితీ, కష్టపడే ధోరణి సహచరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. పదోన్నతి తర్వాత మరింత బాధ్యతతో సేవలు అందిస్తారని నమ్ముతున్నాను" అని అన్నారు.అలాగే భవిష్యత్తులో రమేష్ మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

**తెనాలి సెప్టెంబర్04(లక్ష్యం న్యూస్)** విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం నాజరపేట సంకావారి కొట్ల బజారు, చుట్టుప్రక్కల ఏరియాలో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు డిపార్టుమెంటుకు సహకరించాలని ఏఈ దుర్గారావు ప్రకటనలో తెలిపారు.

## బిజెపి సీనియర్ నేత వెంకటరమణ కు సన్మానం



**చీరాల సెప్టెంబర్ 4 ( లక్ష్యం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మువ్వల వెంకటరమణ రావును స్థానిక బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక గడియార స్తంభం సెంటర్లోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా వెంకటరమణను ఆ పార్టీ నాయకులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రమణరావును పార్టీ గుర్తించి రాష్ట్రస్థాయిలో పదవి కేటాయించడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. సీనియర్ నేత రమణ భవిష్యత్తులో ఇంకా మరిన్ని పదవులు అలంకరించాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనాటి సన్మాన కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్, పట్టణ అధ్యక్షురాలు గుద్దండి భవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల వెంకటేశ్వరరావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నాసిన మణికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి గోలి సాయి, మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు తడవర్తి చంద్రశేఖర్, వేముల వెంకటేష్, మేడికొండ భరణి, అయ్యప్ప, మువ్వల రామచంద్రరావు , శ్రీనివాసరావు, కాలిక, సత్యవతి, కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.

# విజయ గణపతి యూత్ అర్బర్ పేట, కమిటీ ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు





**బాపట్ల సెప్టెంబరు4( లక్ష్యం న్యూస్)**
బాపట్ల పట్టణం, 17వ వార్డులోని విజయ గణపతి యూత్ అక్బర్ పేట, కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మున్సిపల్ ఆఫీసు పక్కన ఉన్న సచివాలయం వద్ద శ్రీ మహాలక్ష్మి అమ్మవారి చెట్టు దగ్గర ఈ ఉత్సవాలను నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ వేడుకల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు 17వ వార్డు జనసేన నాయకుడు మాస కళ్యాణ్ చక్రవర్తి కూడా పాల్గొన్నారు. ఇద్దరూ కలిసి గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ, విజయ గణపతి యూత్ అర్బర్ పేట, కమిటీ వారు వినాయకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల్లో భక్తిభావం పెరుగుతోందని, ఈ భక్తిని అందరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. అనంతరం కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేసి ఇంత గొప్పగా పూజలు చేయాలనే ఆలోచన ఎంతో గొప్పదని, 17వ వార్డు యూత్‌కు తాను ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సుమారు 1000 మందికి అన్నదానం చేశామని, ఎలాంటి లోటు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించగలిగామని తెలిపారు. వినాయకుని వద్ద ఉన్న మూడు లడ్డూలను వేలం వేయగా, భక్తులు వాటిని రూ. 46,000కు దక్కించుకున్నారని కమిటీ సభ్యులు తెలియజేశారు. అనంతరం భక్తులందరూ స్వామివారిని నిమజ్జనం చేసిందికై సాగనంపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుంజి గోపి, దూళ్ళిపూడి నరేష్, తిమ్మన దుర్గాప్రసాద్, బత్తుల శ్రీకాంత్, ఉప్పు దుర్గాప్రసాద్, నక్కల వంశీ, బత్తుల వెంకటేశు, పెద్దమల్లు శ్రీకాంత్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కడపలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు జయప్రదం చేయండి

**- గ్రామీణ రైతులు వ్యవసాయ కూలీలు ఐక్యంగా ప్రతిఘటించాలి**

**- కరపత్రాలు ఆవిష్కరించిన వడ్డెర సంఘం నాయకులు**

**బద్వేలు (లక్ష్యంన్యూస్)**
బద్వేల్ సుందరయ్య కాలనీ నందు గురువారంఅఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 8,9,10 తేదీలలో కడప నగరంలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ , రమణయ్య ,బి ,గంగయ్య ,జిల్లా నాయకులు టీ ,సునీల్ మాట్లాడుతూ కడప జిల్లా సమగ్ర అభివృద్ధి కి పేదలకు వ్యవసాయ భూమి, ఇళ్ల స్థలాలు, తాగునీరు , సాగునీరు , జిల్లాలో ఉక్కు పరిశ్రమ సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి 26 వేల మందికి సాగుభూమి, వేలాదిమందికి ఇళ్ల స్థలాలు సాధించిందని, నిరంతరం రైతు గ్రామీణ పేదల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని, సామాజిక న్యాయం మతసామరస్యం కోసం సంక్షేమ పథకాలు పేదలకు అందాలని ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుంది. అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ మనదేశ వ్యవసాయ, చేనేత రంగాన్ని, చిన్న పరిశ్రమలను దెబ్బతీయడానికి 100% దిగుమతి సుంకాలు విధించి మన దేశ రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీయడానికి పూనుకుంటుంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా రైతాంగ హక్కులు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ అమలు కోసం అనేక ఉద్యమాలు చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కడప నగరంలో 2025 సెప్టెంబర్ 8 న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాల సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతున్నదని ఈ సభలకు ముఖ్య అతిథులుగా కేరళ లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు ఏ.విజయ రాఘవన్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు విక్రమ్ సింగ్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా జాతీయ కన్వీనర్ లలితా బాలన్, కేరళ వ్యవసాయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ చంద్రన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రైతు సంఘాల నాయకులు పాల్గొంటున్నారని కావున జిల్లా నలుమూలల నుండి రైతులు వ్యవసాయ కార్మికులు, కర్షకులు, మేధావులు ,కళాకారులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య ,వెంకటరమణ ,చందు ,వెంకటయ్య ,చంద్రశేఖర్ ,రాములమ్మ , నారాయణమ్మ ,వెంకట సుబ్బమ్మ ,రవణమ్మ , రోషమ్మ ,దేవి ,తదితరులు పాల్గొన్నారు

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్ కు దోచిపెడతారు.?

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ (లక్ష్యంన్యూస్)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదని అన్నారు.గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు. అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తినిపించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు 700 కోట్ల రూపాయలు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు. అని వ్యాఖ్యానించారు.
ఆ తరువాత అక్కడి నుండి చింతకుంట చెరువు వద్దకు వచ్చి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లిఖార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడికి వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసింది. దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉంది. మరి ఆ సొమ్మును ఏం చేశారు? సమాజానికి ఏమైనా సేవ చేశారా? గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు. కనీసం తట్టెడు మట్టి పోశారా? కరెంట్ బిల్లులైనా కట్టారా? అధికారులు, పోలీసులు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తారు. అట్లాంటి వాళ్లకు భోజన, మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా? అవేమీ చేయరు. మరి వసూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు? తీస్తా. ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తా..అని అన్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

# గుత్తా రాజకీయ ప్రేమలేఖలు

**నల్గొండ, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**
నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్‌రెడ్డి ముద్ర. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి సీనియర్ నేతగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన గుత్తా సుఖేందర్ రెడ్డి.. రాజకీయాల్లో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. మూడుసార్లు ఎంపీగా, రెండోసారి శాసనమండలి సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన రాజ్యాంగ బద్ధమైన శాసనమండలి చైర్మన్ గా కొనసాగుతున్నారు. నిత్యం ప్రజాజీవితంలో ఉండేందుకే ఇష్టపడే సుఖేందర్ రెడ్డి.. ముక్కు సూటిగా వ్యవహరిస్తారని పేరుంది. పార్టీల కతీతంగా వివాదారహితుడిగా గుత్తాను నేతలు, కార్యకర్తలు అభిమానిస్తారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నప్పటికీ ఆయన ప్రజా సమస్యలపై స్పందిస్తుంటారు. అవసరమైన సందర్భాల్లో రాజకీయ వ్యాఖ్యలు చేయడంతోపాటు ప్రభుత్వానికి లేఖాస్త్రాలు సంధిస్తున్నారట. ప్రజాపాలనలో ప్రభుత్వం విమర్శలు పాలుకావొద్దని పలు సమావేశాల్లో గుత్తా పరోక్ష హెచ్చరికలు చేశారట. తన రాజకీయ వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలతో సుతిమెత్తని చురకలంటిస్తున్నారట. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లోకీలక వ్యాఖ్యలు. ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద పట్టున్న గుత్తా.. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లో .. కీలక వ్యాఖ్యలు చేశారట. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు పుట్టంగండి నుండి సాగునీటిని విడుదల చేయాలని ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి. దానికి కౌంటర్ గా తనదైన శైలిలో స్పందించిన గుత్తా పుట్టంగండి పంపుహౌజ్ వద్ద ఐదో మోటారు అమర్చేందుకు రూ.148కోట్లు తక్షణమే మంజూరు చేయాలని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఎంఎమ్ఆర్పీ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ లైనింగ్ పనుల విషయంలో కూడా గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇదేరకంగా స్పందించారట. రూ.400కోట్లు లైనింగ్ పనులకు శాంక్షన్ చేశామని మంత్రి ఉత్తమ్ చెప్పినప్పుడు కూడా కేవలం లైనింగ్ మాత్రమే సరిపోదని, కాలువ వెడల్పు కూడా పెంచాలని దానికి తగ్గట్టుగా డిజైన్ చేయాలని సూచించారట. అంతేకాదు ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ఆలస్యం చేస్తోందని, దాని వల్ల కేడర్?లో అసంతృప్తి పెరిగిపోయే ప్రమాదం ఉందని గతంలో గుత్తా హాట్? కామెంట్స్ చేశారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి గుత్తా సుఖేందర్ లేఖ. తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి కూడా గుత్తా సుఖేందర్ లేఖ రాశారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేసిన పనులకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించ లేదు. స్కూల్ బిల్డింగ్ ల నిర్మాణం కోసం అప్పటి కాంట్రాక్టర్లు, స్కూల్ మేనేజ్మెంట్ .. ఎస్ఎంసీ కమిటీలు అప్పుల పాలయ్యాయరని తక్షణమే రూ.361.350కోట్లు చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. మన ఊరు మన బడి బిల్లులు చెల్లించాలని పలువురు కాంట్రాక్టర్లు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సీఎం రేవంత్ కు లేఖ రాయడం వెనక అంతర్యమేమై ఉంటుందని జిల్లాలో చర్చ జరుగుతోందట. ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒరవడిని సృష్టించుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఏ విషయంలో కూడా రాజీపడటంలేదంట. గుత్తా బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయట. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు భూసేకరణ విషయంలో గుత్తా చొరవతోనే రైతులను ఒప్పించగలిగారట. కొడుకు గుత్తా అమిత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసమా? ఉపాధి హామీ నిధుల పంచాయితీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కౌంటర్‌గా జిల్లా కలెక్టర్ కు గుత్తా నోటీసులు ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వం తరపున జరిగే ప్రతి కార్యక్రమానికి, జిల్లా మంత్రుల రివ్యూ మీటింగ్‌లలో పాల్గొంటున్న గుత్తా ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి పరోక్ష చురకలు అంటిస్తూ, విమర్శలు చేస్తున్నారట. తనయుడు గుత్తా అమిత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేయడానికి పెద్దాయన పావులు కదుపుతున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే ఆయన కుమారుడు అమిత్ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. అమిత్‌రెడ్డి పొలిటికల్ ఫ్యూచర్ కోసమే గుత్తా.. రాజకీయ వ్యాఖ్యలతో, ప్రభుత్వానికి లేఖాస్త్రాలతో జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారట. మొత్తానికి ఆయన పొలిటికల్ ప్రేమలేఖల వెనక ఆంతర్యం ఏంటని పొలిటికల్ సర్కిల్స్ చర్చించుకుంటున్నారట. మరికొందరు మాత్రం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖాస్త్రాలతో సరికొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం చుట్టారనీ జిల్లాలో టాక్. మరి సీనియర్‌మోస్ట్ లీడర్ అయిన గుత్తా వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి

# శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలంలో పవిత్రోత్సవాల వైభవం





**పెందుర్తి లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 04.**
విశాఖపట్నం : ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో, విశేష భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ పవిత్రోత్సవాలు భక్తి పరవశంతో వైభవంగా ప్రారంభమయ్యాయి గురువారం పవిత్రోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఆవాహనం, వేద మంత్రోచ్చారణల నడుమ, నాదస్వర , మేళ తాళాలతో శ్రీ స్వామివారి గ్రామ తిరువీధి మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది .

# గణపయ్య లడ్డు కైవసం చేసుకున్న బశెట్టి గారి వేణుగోపాల్

**జిన్నారం సెప్టెంబర్ 04**

**( లక్ష్యం ప్రతినిధి)**



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య పల్లి గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి లడ్డూ వేలం పాటలో మొదటి లడ్డూ బసెట్టి గారి వేణుగోపాల్ 86000 కైవసం చేసుకోవడం జరిగినదిరెండవ లడ్డుని బసెట్టి గారి ధనరాజ్ 67000 కు కైవసం చేసుకోవడం జరిగినది ఈ సందర్భంగా హనుమాన్ అసోసియేషన్ సభ్యులు లడ్డు వేలంపాట పాడిన సభ్యులని లడ్డు ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు

# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఎయిర్పోర్టులో ఘన స్వాగతం

**పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, సీపీ, పలువురు న్యాయమూర్తులు**



**విశాఖపట్నం,**

**లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 04:-**
రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు విమానాశ్రయంలో జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు, న్యాయమూర్తుల నుంచి ఘన స్వాగతం లభించింది. జిల్లాలో ఈ నెల 05వ తేదీన నోవోటెల్, ర్యాడిసన్ బ్లూ హోటళ్లలో జరిగి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం ఆయన బుధవారం సాయంత్రం వాయుమార్గం ద్వారా విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ వీసీ డి. సూర్యప్రకాష్ రావు, ఇతర న్యాయమూర్తులు ఆలపాటి గిరిధర్, పలువురు కోర్టు అధికారులు, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి, గౌరవ సూచకంగా కండువాలు కప్పి ఆత్మీయ స్వాగతం పలికారు.

# రైతు సోదరులకుమెరుగైనసేవలుఅందిస్తాం.

**- ప్రత్తిపాటి పుల్లారావు ప్రతిష్ట పెంచేలా మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తాం..**


**- వ్యవసాయ మార్కెట్ కార్యవర్గం**

**చిలకలూరిపేట సెప్టెంబర్4(లక్ష్యంన్యూస్)**



వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు అంతా కలసి కట్టుగా కృషి చేద్దామని మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మెన్ షేక్ కరిముల్లా అన్నారు.మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతోమార్కెట్ యార్డు చైర్మన్ గా ఎన్నికైన షేక్ కరిముల్లా అధ్యక్షతన గురువారం నాడుఉదయం పాత మార్కెట్ యార్డు యందు ఉన్న సమావేశ మందిరంలో తొలి పాలక మండలి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై పాలకవర్గం చర్చించచరు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఈ క్రాప్ నమోదు పూర్తి స్థాయిలో జరిగేట్లు రైతులను చైతన్యవంతం చేయాలని,అలాగే క్షేత్ర స్థాయిలో అధికారులు కూడా ఈ క్రాప్ నమోదు విషయంలో పూర్తి స్థాయిలో రైతులకు సహకారం అందించాలని కోరారు. అలాగే గ్రామాలలో వ్యవసాయ పనుల నిమిత్తం పంట పొలాలకు వెళ్లే పలు డొంక రోడ్లను అభివృధి చేయాలని, వాటికి సంబంధించిన వివరాలను డైరెక్టర్లు అందజేయాలని కోరారు. అలాగే పాత,కొత్త యార్డులలో ఉన్న గోదాములను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలని పాలక వర్గం నిర్ణయించరు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులను యార్డు పాలక వర్గాలు గాలికి వదిలేశారని, నాటి తప్పులను సరి చేసి, రైతులకు యార్డు ద్వారా అందే ప్రతి ప్రయోజనాన్ని పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుని మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రతిష్ఠను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పాలకవర్గం తెలియజేయడం జరిగింది. సమావేశానికి గౌరవ సభ్యులు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, యార్డు కార్యదర్శి రాయుడు,యార్డ్ డైరెక్టర్లు అనంత వీర కుమారి, గుదే అంజలి, కూరపాటి నాగ మల్లేశ్వరి, చెన్నంశెట్టి పద్మావతి,పల్లపు సుమలత, మందా దుర్గ భవని, నెల్లూరి శాంతి ప్రియ, జష్టి రవి, షేక్ అబ్దుల్ నబీ, కాటూరి శ్రీనివాసరావు, పోపురి హనుమంతరావు, అముదాల లీలా కిషోర్, మొగిలి వేంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల స్థాయి అధికారులు



**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల స్థాయి అధికారులు తెలిపారు. గురువారం పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ 1 అనిల్ కుమార్, ఎంఈఓ 2 రవికుమార్ పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ముందుగా విద్యార్థులకు వడ్డించే అన్నం, కూరలు, గుడ్లు పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులను ప్రతిరోజు భోజనం ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. 460మంది విద్యార్థులు హాజరయ్యారని, 360మంది విద్యార్థులకు భోజనం తయారు చేశామని, మిగిలిన 100 మంది విద్యార్థులు ఇంటి దగ్గర నుంచి క్యారేజీ తీసుకు వస్తున్నారని ప్రధానోపాధ్యాయులు శేషరెడ్డి తెలియజేశారు. అనంతరం తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్నం పూట పెడుతున్న భోజనం సక్రమంగా నిర్వాహకులు వండి పెట్టాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ బాలు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక చవితి అన్నవితరణలో “వాసుపల్లి” సైతం...

### - మరో మండపానికి(ఇగో బాయ్స్) రూ. 5000 విరాళం



**విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 4::**

లిదక్షిణ నియోజకవర్గంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తాను సైతం అంటూ విరివిగా విరాళం అందిస్తూ తన భక్తిలో కూడా సేవ చాటుకుంటున్నారు. ఆపద్బాంధవుడు నిస్వార్థ సేవకుడు దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గణేష్ మండపాల అన్న ప్రసాద వితరణ కు అందిస్తున్న సాయం లో భాగంగా ఇగో బాయ్స్ కమిటీ సభ్యులకు తన సొంత నిధులతో రూ. 5000 సాయం అందించారు . శ్రీ విఘ్నేశ్వరుడి ఉత్సవాల్లో మాత్రమే అత్యధికంగా యువత ఒక్కటిగా చేరుకొని వైభవంగా పండుగను చేస్తారన్నారు. దేశవ్యాప్తంగా అంబరాన్ని అంటిన సంబరాలు విశాఖలో దక్షిణ నియోజకవర్గంలో వందలాది మండపాలు లక్షల మందికి అన్నవితరణ చేయడం గర్వకారణం అన్నారు.లిభక్తులతో పాటు ఆకలితో అలమటించే అన్నార్తులు, బిక్షాటన చేసేవారు కడుపు నింపుకునే ఇటువంటి అన్నదానాలు పాల్గొనడం సంతృప్తిని ఇస్తాయనీ వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్,స్టేట్ కల్చరల్ వింగ్ సెక్రెటరీ కంటుముచ్చు సాగర్, 36వ వార్డ్ ప్రెసిడెంట్ మహమ్మద్ షకిల్, జిల్లా బీసీ సెల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కిషోర్, జిల్లా ఎస్సీ సెల్ చెన్నా శ్రీధర్,జమీల్, సుబ్రహ్మణ్యం, జిల్లా ఆర్టిఐ సెకరెటరీ అరుగుల రాజు, చోడిపిల్లి శివ,కనక మహాలక్ష్మి, సత్యవతిమ్మ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగారావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం



**యద్లపాడు సెప్టెంబర్ 4 (లక్ష్యం న్యూస్)**

మండల పరిధిలోని లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళ లు అర్పించారు. పాఠశాల లో సీనియర్ ఉపాధ్యాయినిలు కె రమాదేవి,ఎం.మేరీ సౌరీలు లను ఘనంగా సత్కరించారు.వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రామిరెడ్డి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ షేక్.జాన్ సైదులు,కో ఆప్షన్ సభ్యులు మురుకుట్ల శ్రీధర్ కుమార్ (బుజ్జి), నంబూరు శివరామకృష్ణ, తోకల సత్యనారాయణ ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, విజయ శామ్యూల్, కిరణ్ కుమార్, యస్.వరప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గౌరవ స్పీకర్ అయ్యన్న పాత్రుడు జన్మదిన వేడుకలు

### - మెగా రక్తదాన శిబిరాలు ప్రారంభించిన: స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు

**నర్సీపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 4::**



ఘనంగా గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు జన్మదిన వేడుకలు నర్సీపట్నం స్పీకర్ నివాసంలో నిర్వహించబడ్డాయి ఉదయం 7 గంటల నుంచే అభి మానులు అధికారులు, నాయకులు తరలివచ్చి గౌరవ స్పీకర్ కి పూల గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాలను ఉదయం 9 గంటలకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. సెంట్రల్ ఆక్సిజన్ పనుల ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టి శుభా రంభం చేశారు రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలుపుతూ వారితో ఫోటోలు దిగారు అనంతరం నర్సీ పట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు మీడియాతో మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నంలో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి నట్టు తెలిపారు నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి లో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం,నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్, అలాగే ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ వారు శిబిరాలను ఏర్పాటు చేశారని తెలిపారు అదేవిధంగా బొడ్డేపల్లి మార్కెట్ యార్డు వద్ద రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు కూడా శిబిరం ఏర్పాటు చేసి నట్టు వివరించారు తన పుట్టినరోజు ముఖ్యమేమీ కాదని, రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు ప్రతి సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు ఈ ఏడాది స్పందన మరింతగా లభించిందని గౌరవ స్పీకర్ పేర్కొన్నారు ఎన్టీఆర్ అందించిన ఈ ప్రభుత్వ ఆసుపత్రిని ఎన్నో మార్గాల్లో అభివృద్ధి చేశామని కానీ గత ఐదు సంవత్సరాల్లో ఆసుపత్రి అభివృద్ధి నిలిచి పోయిందని అన్నారు గత సంవత్సరం నుండి నర్సీ పట్నం ఆసుపత్రిని పూర్వ వైభవం తీసుకురావడానికి తన శక్తి మేరకు కృషి చేస్తు న్నానని ఇప్పటి వరకు 70 శాతం అభివృద్ధి సాధిం చామని ఇంకా చేయ వలసింది మిగిలే ఉందని తెలిపారు ప్రభుత్వ సహ కారం జిల్లా కలెక్టర్ సహ కారంతో నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి అభి వృద్ధికి రూ.47లక్షలు,రూరల్ మరియు మండలాల అభి వృద్ధికి రూ.72.50 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌కు సెంట్రల్ ఆక్సిజన్ పైపులైన్లు, ఇతర మరమ్మత్తులు చేపడు తున్నామని స్పష్టంచేశారు.

## నియోజకవర్గ అభివృద్ధికై విఘ్నేశ్వర మహా చండీయాగం

### - యాగం చేసిన టిడిపి అధికార ప్రతినిధి మహేంద్రనాథ్



**చీరాల సెప్టెంబర్ 4 ( లక్ష్యం వ్యూస్ )**

నియోజకవర్గ ప్రజల అభివృద్ధిని, పార్టీ క్షేమాన్ని కాంక్షిస్తూ టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి, స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య తనయుడు మహేంద్ర నాథ్ విఘ్నేశ్వర మహా చండీయాగం నిర్వహించారు. గురువారం ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆవరణంలో చండీయాగం చేయడం జరిగింది. వినాయక చవితి గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, మరియు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మహేంద్ర నాథ్ స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలలో స్వామివారికి చండీయాగం చేసే అదృష్టం రావడం ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు మా కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ ప్రజలకు, టిడిపికి కలకాలం ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనాటి చండీయాగం కార్యక్రమంలో మహేంద్ర నాథ్ తల్లి బాలకొండమ్మ, కుటుంబ సభ్యులు మరియు స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు జనసేనలో కుంపట్లు

**ఒంగోలు, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**

ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ? ఒడా ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ నియమితులయ్యారు. పదవీ స్వీకార కార్యక్రమాన్ని కూడా మాంఛి? అట్టహాసంగా నిర్వహించారు. పార్టీకి చెందిన కీలక నేతలు, టీడీపీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలంతా అటెండయ్యారు. అయితే ఏంటంట? అదంతా రొటీనే కదా? ఇప్పుడు కొత్తగా చెప్పొచ్చేది ఏంటంటారా? జస్ట్ వెయిట్. అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఒడా ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంతా హాజరయ్యారుగానీ? అదే?. జనసేనలో ఉన్న కీలక నాయకుడు, ఒంగోలు నియోజకవర్గానికే చెందిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి కనీసం కాకితో కూడా కబురు పెట్టలేదన్న వ్యవహారం పొలిటికల్‌గా కలకలం రేపుతోంది. అంతేకాక రియాజ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పెట్టిన ఫ్లెక్సీల్లో కూడా ఎక్కడా బాలినేని ఫోటో కనీసం చిన్నదిగా కూడా వేయకపోవడం చర్చనీయాంశం అయ్యింది. దీని మీద బాలినేని వర్గం తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతోందట. వైఎస్ కుటుంబ బంధువైన బాలినేని.. 2019 జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. రెండున్నరేళ్ల తర్వాత పునర్వ్యవస్థీకరణలో బాలినేనిని తప్పించారు జగన్. గత ఎన్నికల్లో ఒంగోలు నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయారాయన. అటు నియోజకవర్గంలో పుష్కర కాలంగా బాలినేని, టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ మధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది.నాలుగుసార్లు ఇద్దరూ ముఖాముఖి తలపడగా చెరో రెండుసార్లు గెలిచారు. అయితే? 2024 ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో వైసీపీని వదిలి జనసేనలో చేరారు బాలినేని శ్రీనివాసరెడ్డి. ఒకే కూటమిలో ఉన్నా? బాలినేని, దామచర్ల మధ్య వైరం ఏ మాత్రం తగ్గలేదు. మాజీమంత్రి జనసేనలో చేరే సందర్భంలో కూడా తీవ్రంగా వ్యతిరేకించారు సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల. ఆ టైంలో ఫ్లెక్సీల చించివేతలు కూడా జరిగాయి. కూటమి అన్నాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరని స్వయంగా పవన్ కళ్యాణ్ ఇదే జిల్లాలో చెప్పాక కూడా మాజీ మంత్రి అనుచరులు పెట్టిన హరిహరవీరమల్లు సినిమా ఫ్లెక్సీలను తొలగించటం హాట్ టాపిక్ అయింది. ఈ పరిణామ క్రమంలో తాజాగా ఒడా ఛైర్మన్ పదవీ ప్రమాణ కార్యక్రమం గ్యాప్‌ను మరింత పెంచిందని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. అధికారిక కార్యక్రమం, పైగా సొంత పార్టీ నాయకుడు ఛార్జ్ తీసుకుంటున్న సందర్భం.అయినా సరే? మాజీ మంత్రికి ఆహ్వానం పంపకపోవడం గురించి గట్టిగానే మాట్లాడుకుంటున్నారు ఒంగోలు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఇన్నాళ్ళు టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టుగా ఉన్న వార్? ఇప్పుడు జనసేన వర్సెస్ జనసేనగా మారిపోయిందని అంటున్నారు. ఒకటి ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేతో కలిసుండే జనసేన గ్రూప్‌కాగా? రెండోది బాలినేని శ్రీనివాసరెడ్డి గ్రూప్‌గా విడిపోయినట్టు కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల కృషివల్లే తనకు ఒడా ఛైర్మన్ పదవి వచ్చిందని భావిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆహ్వానాలను కూడా ఆయన చెప్పినట్టే పంపారట. అందుకే సొంత పార్టీ నేత అయినా? బాలినేనికి కనీస పిలుపులు లేకపోగా? ఫ్లెక్సీల్లో ఎక్కడా ఆయన ఫోటో సైతం కనిపించలేదంటున్నారు. అలాగే బాలినేనితో కలివిడిగా ఉంటున్న జనసేన ఏకైక కార్పొరేటర్ ములగా రమేష్, ఆ పార్టీ మహిళా నేత రాయపాటి అరుణకు కూడా ఆహ్వానాలు వెళ్లలేదట. ఒంగోలులో భారీ కార్యక్రమాన్ని నిర్వహించినా? జనసేనలో ఓ వర్గం అంటూ తమను పక్కన పెట్టడంపై వాళ్ళు కూడా గట్టిగానే ఫైర్ అవుతున్నట్టు తెలిసింది.మరోవైపు అదేసభలో మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ బాలినేనిని మరోసారి టార్గెట్ చేసి మాట్లాడటం కూడా వివాదాస్పదం అవుతోంది. ఎన్నికల తర్వాత జనసేనలోకి వచ్చిన వారికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదన్నట్లుగా మాట్లాడారు దామచర్ల. వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులు కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాట్లాడటంపై కూడా చర్చించుకుంటున్నారట ఒంగోలులో. ఈ క్రమంలో? ఒంగోలు పరిణామాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారట జనసేన నేతలు. ఇది పార్టీలో కూడా వర్గపోరుకు దారి తీస్తుందని, తీవ్రంగా డ్యామేజ్ జరుగుతుందని భావిస్తోంది ఒంగోలు జనసేనలోని ఓ వర్గం. అటు బాలినేని కూడా సెప్టెంబర్ మొదటి వారంలో పవన్ కళ్యాణ్ తో పాటు సీఎం చంద్రబాబును కూడా కలిసే అవకాశం ఉందంటున్నారట. మొత్తంగా దీన్ని చూస్తుంటే ఒంగోలు కూటమిలో రచ్చ రంబోలా అయ్యేట్టే ఉందంటున్నారు పరిశీలకులు.

# గంటకు కలిసిరాని కాలం...

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**



తెలుగుదేశం పార్టీలో ఓ వెలుగు వెలిగిన ఉత్తరాంధ్ర నేత. ఐదు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రి, ఒక విడత ఎంపీ. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి అంటే ఎరుగని గంటా?.ఎలక్షన్ వ్యూహాలు డిఫరెంట్ గా వుంటాయి. గెలిచిన చోట తిరిగి పోటీ చేయకపోవడం ఆయన ఆనవాయితీ. అయితే అందుకు భిన్నంగా 2024లో భీమిలి నుంచి రెండోసారి పోటీ చేసి రాష్ట్రంలోనే సెకండ్ హయ్యస్ట్ మెజారిటీతో గెలిచారు గంటా. ఆ జోష్‌లో మరోసారి మంత్రి పదవి ఆశించారాయన. కానీ వివిధ సమీకరణల కారణంగా? ఆ ఛాన్స్ దక్కలేదు. పైగా.. పేరుకి అధికారపార్టీలోనే వున్నా ఒంటరిగా మిగిలిపోయారా??. అనే స్థాయికి చేరుకున్నాయి పరిణామాలు. అందుకు కారణం మాత్రం గంటా శ్రీనివాస్ స్వయంకృతమేనన్నది ఆయన ప్రత్యర్థుల మాట.టీడీపీ అధిష్టానం ఆయనకు నో కాన్ఫిడెన్స్ బోర్డు పెట్టేసిందని, ఇప్పట్లో దాన్ని మార్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే సీనియర్ ఎమ్మెల్యేలు ఈ మాజీ మంత్రితో మర్యాద పూర్వక కలయికలు తప్ప కీలక వ్యవహారాల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న ప్రచారం జరుగుతోంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, గంటా మధ్య దూరం బహిరంగ రహస్యం. ఇటీవల భీమిలి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఇద్దరు కార్పొరేటర్స్ గళం విప్పితే?. మందలించాల్సిన జిల్లా నాయకత్వం దానికి విస్తృతమైన ప్రచారం కల్పించడంతో పాటు హైకమాండ్ వరకు మోసిందట. అంతకు ముందు విశాఖకు విమాన సర్వీసులు నడపడంపై గంటా చేసిన సోషల్ మీడియా పోస్ట్ పార్టీలో తీవ్ర చర్చకు కారణం అయింది. విశాఖ నుంచి విజయవాడకు విమాన సర్వీసులు కుదించడంపై స్పందిస్తూ? ఆంధ్రా టూ ఆంధ్రా వయా తెలంగాణ అనే పోస్టింగ్ మీద హైకమాండ్ అసహనం ప్రదర్శించినట్టు ప్రచారం జరిగింది. ఇలాంటివన్నీ కలిపి పార్టీ పెద్దలతో గంటాకు గ్యాప్ పెరిగినట్టు చెప్పుకుంటున్నారు. అయితే? ఇదంతా ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, బ్యాక్‌గ్రౌండ్ కూడా గట్టిగానే ఉందంటున్నారు. 2014-19 మధ్య చంద్రబాబు కేబినెట్లో విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు గంటా. అప్పట్లో పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో వర్గ పోరు నడిచింది.ఒకరు చేరదీసిన వాళ్ళని మరొకరు దగ్గరకు రానిచ్చేవారు కాదు. ఈ క్రమంలో విశాఖ భూకుంభ కోణం సహా అనేక అంశాలపై అయ్యన్న, గంటాల మధ్య వార్ పీక్స్ లో నడిచింది. అధినాయకత్వంతో విభేదించడం, అలకపూనడం వంటి చర్యలు గంటా మీద చంద్రబాబుకు ఒక అభిప్రాయం ఏర్పడటానికి కారణం అయ్యాయంటున్నారు. ఇక 2019లో టీడీపీ ఓడిపోయినా? విశాఖ జిల్లాలో మాత్రం నాలుగు సీట్లు గెలుచుకుంది. వీటిలో గంటా విజయం సాధించిన విశాఖ నార్త్ ఒకటి. అప్పట్లో ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాస్ టీడీపీని లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం బలంగా ఉంది పెద్దల్లో. అందుకు తగ్గట్టే? అధినేత కార్యక్రమాలకు దూరంగా ఉండేవారాయన. హైకమాండ్ ఫోన్లకు అందుబాటులో లేకపోవడం, నియోజకవర్గ బాధ్యతలు ఇన్చార్జ్ చేతుల్లో పెట్టేయడం వంటివి టీడీపీ పెద్దల దృష్టిలో ఆయన పలుచన కావడానికి కారణం అయ్యాయి. అదే సమయంలో గంటా వైసీపీకి దగ్గరవుతున్నారని, ముహూర్తం కూడా పెట్టేసుకున్నారంటూ అప్పట్లో ఒకటికి రెండు సార్లు ప్రచారం జరిగింది. ఆ లీకులను గంటా ఎంజాయ్ చేశారే తప్ప ఖండించకపోవడాన్ని పార్టీ జీర్ణించుకోలేకపోయింది. దాంతో పాటు రుషికొండ వివాదంపై స్పందన.. ఇలా ఒకటి కాదు, రెండు కాదు?చాలా వ్యవహారాల్లో ప్రతికూల వాతావరణం ఏర్పడింది ఆయనకు. దీంతో పొలిటికల్ ప్లాన్స్ వేయడంలో దిట్ట అయిన గంటా? ఇప్పుడు స్టైల్ మార్చారట. తొందరగానే తత్వాన్ని గ్రహించి?. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు, లోకేష్‌ను ప్రసన్నం చేసుకోవడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని డిసైడై పద్ధతి మార్చుకున్నట్టు కనిపిస్తోంది. గతంలో పార్టీ పెద్దలు జిల్లాకు వచ్చినప్పటికీ అంటీముట్టనట్టుగా వుండే పరిస్థితి నుంచి బయటపడి? ఇప్పుడు ఎదురెళ్ళి స్వాగతం పలికే వరకు వచ్చిందట వ్యవహారం. ఇటీవల లోకేష్ తరచూ విశాఖ వస్తున్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు వెళ్ళడం, ఆహ్వానించడం రొటీన్ కానీ? గంటా శ్రీనివాస్ గతానికి భిన్నంగా ఎయిర్ పోర్టుకు వెళ్ళి వినమ్రంగా స్వాగతించడం చూసి?.ఇదేదో కొత్తగా వుందే అని గుసగుసలాడేసుకుంటున్నారు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఆ మధ్య బహిరంగ వేదికపై చంద్రబాబును ఓ రేంజ్‌లో ఆకాశానికెత్తేశారు గంటా. ఇప్పుడు లోకేష్‌ను ప్రసన్నం చేసుకునేందుకు డబుల్ ట్రయల్స్‌లో ఉన్నారాయన.తాజాగా రెండు రోజుల పర్యటన కోసం విశాఖకు వచ్చిన విద్యాశాఖ మంత్రితో కలిసి ఒకే డయాస్ పంచుకోవడం, భీమిలి నియోజకవర్గం స్కూల్స్‌లో ఏఐ ల్యాబ్స్‌ను ప్రారంభించడం కొంత సానుకూలతగా భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ పరంగా జరిగిన కార్యక్రమమే అయినప్పటికీ? లోకేష్‌తో గంటాకు గ్యాప్ తగ్గిందా?.? అన్న భావన కలిగించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాయి టీడీపీ వర్గాలు. రాజకీయంగా వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులను ఇప్పుడే అంచనా వేయడం కష్టం. ఏదేమైనా? ఆయనలో వచ్చిన ఈ మార్పు గురించి మాత్రం పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

# మరింత చౌకగా పెట్రోల్...


**మాస్కో, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**



అట్లాంటిక్ బేసిన్ నుంచి తీసే.. బ్రెంట్ చమురుతో పోలిస్తే దాదాపు 5 డాలర్లు చౌకగా రష్యా చమురు అమ్ముతోంది. దీంతో.. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోకుండా.. మనదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2019-2020 ఆర్థిక సంవత్సరంలో భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 1.7 శాతం ఉండగా.. 2024-25 సంవత్సరంలో ఏకంగా 35.1శాతానికి ఎగబాకింది. పరిమాణం పరంగా చూస్తే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ 245 మిలియన్ మెట్రిక్ టన్నుల(ఎంఎంటీ) ముడిచమురును దిగుమతి చేసుకోగా.. ఇందు లో 88 ఎంఎంటీ ముడిచమురు ఒక్క రష్యా నుంచే రావడం గమనార్హం. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. జులైలో దాదాపు 32 వేల కోట్ల మేర విలువైన చమురును భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసింది. ఇంధన అవసరాల కోసం భారత్ 85 శాతం మేర దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ సహా దాదాపు 40 దేశాల నుంచి ముడిచమురును సమకూర్చుకుంటోంది. గయానా, బ్రెజిల్, కెనడా వంటి దేశాలు కొత్తగా చేరడంతో భారత్ ఇంధన భద్రత మరింత మెరుగుపడింది. రష్యా ఆయిల్ లేకున్నా భారత్ ఇతర దేశాలతో ఉన్న సంబంధాలతో తన డిమాండ్‌కు సరిపడా ముడిచమురును సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరిగితే దేశ దిగుమతుల వ్యయాలు పెరగడానికి ఆస్కారం ఉంటుంది.కానీ, ట్రంప్ సుంకాలతో.. ఈ సెప్టెంబర్ నుంచి రష్యా నుంచి మరింత చమురు దిగుమతి చేసుకోవాలని, భారత్ భావిస్తోంది. సుమారు మూడు లక్షల బ్యారెల్స్ చమురును రష్యా నుంచి అదనంగా కొనుగోలు చేయాలని భారత్ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అంతేకాక, రష్యా ఒక బ్యారెల్‌పై 2 నుంచి 3 డాలర్ల డిస్కౌంట్ కూడా ఇవ్వటంతో.. భారత్‌కు ఈ కొనుగోళ్లు మరింత లాభదాయకంగా

# నా విజయాలన్నీతల్లిదండ్రులకే అంకితం బాలయ్య

**పామర్రు (లక్ష్యంన్యూస్)**



ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులో పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సందడి చేసారు. ఎన్టీఆర్.. బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించారు. తన సినీ ప్రస్థానంలో 50 ఏళ్లు పూర్తిచేసుకుని... వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న తరువాత బాలయ్య నిమ్మకూరుకు మొదటిసారి వచ్చారు. అయనకు స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు గార్డ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికారు. మహిళలు బాలయ్యకు మంగళ హారతిలిచ్చారు. బాలయ్య మాట్లాడుతూ పద్మభూషణ్ , దేశంలో మొదటి కళాకారుడుగా బుక్ ఆఫర్ రికార్డ్స్ లో స్థానం పొందడం. వరుస సినీ విజయాలను... ప్రజల విజయాలుగా భావిస్తున్నా. పదవులు నాకు ముఖ్యం కాదు... వాటికే నేను అలంకారమన్నది నా భావన. ఈ విజయాలన్నీ తల్లిదండ్రులకు.. అంకితం చేస్తున్న. తండ్రైన..గురువైన... దేవుడైన నాకు అన్ని... ఎన్టీఆర్. పాత్రలకు ప్రాణం పోస్తూ నటించిన ఎన్టీఆర్, దరిదాపులకు చేరాలన్నదే నా తపన. ఎన్టీఆర్ ఉన్నత స్థితికి రావడానికి... తల్లి బసవతారకం చేసిన త్యాగాలు, అందించిన సహకారం ఎనలేనిదని అన్నారు.

# ఛేనేతల కోసం కార్యక్రమం..

**గుంటూరు, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**
ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులను ఆఫ్ లైన్, ఆన్ లైన్‌లోనూ అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. అలాగే పవర్ లూమ్స్ యజమానులకు కూడా నెలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటుగా థ్రిఫ్ట్ ఫండ్‌కు నిధులు కేటాయింపు ద్వారా చేనేతలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత వస్త్రాలకు జీఎస్టీ భారం కూడా భరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి



శ్రీకారం చుట్టింది. నేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతో పాటుగా.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.త్వరలోనే చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. ఓవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో భాగంగా.. ఏపీలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేయడానికి.. ఆప్కో ద్వారా ఇంటి వద్దకే చేనేత వస్త్రాలు అందించే సదుపాయం తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. ఇందులో భాగంగా ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించినట్లు వెల్లడించారు.పోచంపల్లి, మంగళగిరి, ధర్మవరం పట్టు చీరలతో పాటుగా ఆప్కో ద్వారా రెడీమేడ్ దుస్తులు కూడా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టినట్లు మంత్రి సవిత వెల్లడించారు. పిల్లలు, మహిళలు, యువత, అన్ని వర్గాలను ఆకర్షించేలా.. ఆప్కో ద్వారా చేనేత, రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందన్న మంత్రి సవిత.. నేత కార్మికులకు సంవత్సరం పొడుగునా ఉపాధి, పని ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## 22 నుంచి అమల్లోకి కొత్త జీఎస్టీ

**ముంబై, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**
ఊహించినట్టుగానే గేమ్‌ఛేంజర్ లాంటి నిర్ణయాలను ప్రకటించింది జీఎస్టీ కౌన్సిల్. రైతులు, సామాన్య–మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొచ్చింది. కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లను సెప్టెంబర్ 22నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్ర ప్రభుత్వం.దేశ ప్రజలకు సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది కేంద్రం. జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వం.. నిత్యవసర వస్తువులపై కలలో కూడా ఊహించనివిధంగా పన్నులను తగ్గించింది. కొన్నింటిపై అయితే మొత్తం జీఎస్టీనే ఎత్తేసింది. కేవలం రెండే రెండు స్లాబులను ప్రకటించింది. ఒకటి ఐదు శాతం, రెండోది 18శాతం.. అయితే, లగ్జరీ ఐటెమ్స్‌పై 40 పర్సెంటేజ్ విధించింది.33 ప్రాణాధార ఔషధాలు, లైఫ్–హెల్త్–టర్మ్ బీమా పాలసీలు, పర్సనల్–లైఫ్ ఇన్సూరెన్స్‌లపై పూర్తిగా ఊూని ఎత్తేసింది కేంద్రం. అలాగే, స్టూడెంట్స్‌కి అవసరమైన మ్యాప్స్, చార్ట్స్, గ్లోబ్స్, పెన్సిల్స్, షార్ప్‌నర్స్, ఎరైజర్స్, నోట్‌బుక్స్‌పై ఊూని పూర్తిగా తొలగించింది. గతంలో వీటన్నింటిపై 5నుంచి 12శాతం ఊూ ఉండేది.నిత్యవసరాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పాల ఉత్పత్తులు, బేబీ కేర్, ఫర్టిలైజర్స్.. ఇలా అనేక వస్తువులపై ఇప్పటివరకు 12 నుంచి 18శాతమున్న ఊూని 5శాతానికి తగ్గించింది. ఇందులో హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, సబ్బులు, టూత్‌బ్రెష్‌లు, షేవింగ్ క్రీమ్.. బటర్, నెయ్యి, చీజ్, డెయిరీ ప్రొడక్ట్స్, ప్రీప్యాక్డ్ నమ్‌కీన్స్, కాఫీ–టీ ఉత్పత్తులు.. ప్యాకేజ్డ్ చపాతీ, రోటీ, పరోటా.. డ్రై ఫ్రూట్స్ అండ్ నట్స్.. సీ–ఫుడ్.. ఐస్‌క్రీమ్స్, ఫ్రొజెన్ ఫుడ్స్.. ఫ్రూట్ డ్రింక్స్, బేవరేజెస్.. బేకరీ ఉత్పత్తులు, చాక్లెట్స్, పన్నీర్–చెనా, సాస్ అండ్ సలాడ్స్, జామ్ అండ్ జెల్లీస్, ప్లాంట్ బేస్డ్ మిల్క్.. చిన్నపిల్లలకు వాడే నాప్కిన్లు, డైపర్లు, ఫీడింగ్ బాటిల్స్.. డయాగ్నోసిస్ పరికాలు, మెడిసిన్స్, పరికరాలు, కళ్లద్దాలు.. ట్రాక్టర్ విడిభాగాలు.. సైకిల్స్.. బయో పెస్టిసైడ్స్, బిందుసేద్యం పరికరాలు ఉన్నాయి.ఆ తర్వాత 18శాతం స్లాబ్.. ఇందులో సిమెంట్, టూవీలర్స్ అండ్ త్రీవీలర్స్, చిన్న కార్లు, 350 సీసీ కంటే తక్కువ వాహనాలు, ఏసీలు, టీవీలు, క్లీనింగ్ ఉత్పత్తులు, మానిటర్స్ అండ్ ప్రొజెక్టర్స్ ఇందులో ఉన్నాయి. గతంలో వీటన్నింటిపై 28శాతం ఊూ ఉండగా.. దాన్నిప్పుడు 18శాతానికి తగ్గించారు. ఇక ఫైనల్‌గా 40 పర్సంటేజ్ స్లాబ్.. ఇందులో దాదాపు విలాసవంతమైన వస్తువులను చేర్చింది. 1200 సీసీ దాటిన పెట్రోల్ కార్లు, 1500 సీసీ దాటిన డీజిల్ కార్లు.. పాన్ మసాలా, సిగరెట్, గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తులు.. కార్బొనేటెడ్ కూల్‌డ్రింక్స్‌పై అత్యధికంగా 40శాతం పన్ను విధించింది.రైతులు, సామాన్యులను దృష్టిలో పెట్టుకుని నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ జీఎస్టీ సంస్కరణలు.. పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందన్నారు. పేద–మధ్యతరగతి తోపాటు వ్యవసాయ–వైద్యరంగాల్లో కొత్త జీఎస్టీ స్లాబ్స్.. గేమ్ ఛేంజర్‌గా మారతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు




### రాజమౌళి సినిమాపై ఆ దేశ మంత్రి వ్యాఖ్య

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్–ఎస్‌ఎంబి29' (వర్కింగ్ టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు–, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు– ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

### మళ్లీ నటించాలనే ఉంది

# గోవా బ్యూటీ ఇలియానా

గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి





ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను

# తిరుమలకు సీప్లేన్...



**తిరుమల, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**
ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా కీలక చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఈ క్రమంలోనే సీప్లేన్ సర్వీసులు ప్రారంభించే ఆలోచన చేస్తోంది. ఇప్పటికే విజయవాడ శ్రీశైలం మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అమరావతి, గండికోట, తిరుపతిలో ప్రారంభించే ందుకు చర్యలు మొదలయ్యాయి. తిరుపతి కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమమే సీప్లేన్ సర్వీసులు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి శ్రీశైలం రిజర్వాయర్ వరకూ సీప్లేన్ ట్రయల్ రన్ ఇప్పటికే నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం కావటం మరిన్ని ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తర్వాతి దశలో అమరావతి, తిరుపతి, గండికోట ప్రాంతాలలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ఎయిర్ కనెక్టివిటీ పెంచేందుకు ఏపీ ప్రభుత్వం ఎనిమిది ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించింది. అందులో అమరావతి, తిరుపతి, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, శ్రీశైలం, రుషికొండ ప్రాంతాలు ఉన్నాయి.అయితే ఈ ఎనిమిదిలో తొలి విడతగా అమరావతి, తిరుపతి, గండికోటలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని ఏపీ పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అమరావతి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్, గండికోట రిజర్వాయర్ వద్ద వాటర్ ఏరోడ్రోమ్స్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తిరుపతి కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీస్ ఏర్పాటుపై కీలక అప్ డేట్ వచ్చింది. తిరుపతికి 15 కిలోమీటర్ల దూరంలో ఉండే కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్‌ను ఫీడ్ బ్యాక్ హైవేస్ అనే సంస్థ రూపొందిస్తోంది. అక్టోబర్ నాటికి డీపీఆర్ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. మార్చి 2026 నాటికి ఏరోడ్రోమ్ ఏర్పాటు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఉడాన్ రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఏపీలోని 32 రూట్లను గుర్తించారు. అందులో తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ కూడా ఉంది. సాంకేతిక అంశాల పరిశీలన అనంతరం కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయించారు. రేణిగుంట ఎయిర్ పోర్టు సహకారంతో దీనిని నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు గతేడాది విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీప్లేన్ సర్వీస్ ట్రయల్ నిర్వహించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి వెళ్లి మల్లన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరిగి శ్రీశైలం నుంచి విజయవాడకు చేరుకున్నారు. అయితే ఈ మార్గంలో పూర్తిస్థాయిలో సీప్లేన్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

# ఏపీకి పెట్టుబడుల వరద

## - ఆంధ్ర కేంద్రంగా ఐ ఫోన్స్ తయారీ

**తిరుపతి, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**



బాబు సీఎంగా ఉంటే అన్నీ అలా అయిపోతాయి అంతే.. ట్రాక్ రికార్డ్ అలా ఉంది మరీ.. కొండలు, గుట్టలున్న బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ లో ఐటీని తీసుకొచ్చి హైదరాబాద్ రూపురేఖలు మార్చిన ఘనత చంద్రబాబుది.. ఐటీని హైదరాబాద్ కు తీసుకొచ్చి ఇప్పుడు తెలంగాణకు ఆయువు పట్టుగా మార్చడంలో బాబు కృషి ఉందనేది అందరి మాట.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ ను డెవలప్ చేసిన చంద్రబాబుకు దేశ, విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలతో మంచి సత్సబం ధాలున్నాయి. ఆ పరిచయాలే నేడు రాజధాని కూడా లేని ఆయువుపట్టులా నిలుస్తున్నాయి.. బాబు చొరవ.. పారిశ్రామికవేత్తల తోడ్పాటుతో ఏపీకి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. పారిశ్రామిక వేత్తల అవసరాలకు అనుగుణంగా భూములు, అనుమతులు, ఇతర సదుపాయాలను కల్పిస్తూ.. రాయితీలు ఇస్తూ ఏపీని అభివృద్ధి చేయడంలో చంద్రబాబు మళ్లీ నిత్య కృశీవలుడిగా మారుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ కష్టపడుతూ ఏపీకి గొప్ప కంపెనీలను పట్టుకొస్తున్నాడు. తద్వారా ఉద్యోగ, ఉపాధికి బాటలు వేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల రంగం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ప్రముఖ సంస్థ హిందాల్కో ఇండస్ట్రీస్ కుప్పంలో రూ. 586 కోట్లతో ఒక అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏంటంటే ఈ యూనిట్‌లో తయారయ్యే అల్యూమినియం ఛాసిస్‌లు నేరుగా ఐఫోన్ తయారీలో ఉపయోగించబడతాయి. దీనితో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ ఐఫోన్ సప్లై చైన్‌లో చేరబోతోందిఈ ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో స్థాపించడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. కుప్పం భౌగోళికంగా ఒక త్రి–రాష్ట్ర కూడలి. ఇది కర్ణాటక, తమిళనాడు సరిహద్దులకు దగ్గరగా ఉండటంతో బెంగళూరు, చెన్నై వంటి నగరాల మౌలిక సదుపాయాలకు సులభంగా అనుసంధానం అవుతుంది. వాస్తవానికి కుప్పం నుండి బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం, బెంగళూరు నగరం నుండి ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం కంటే తక్కువగా ఉంది. ఇది లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించి, పెట్టుబడదారులకు ఆకర్షణీయంగా మారింది.ఇప్పటికే బెంగళూరుకు సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఐఫోన్ 17 ఉత్పత్తిని ప్రారంభించింది. ఇప్పుడు కుప్పంలో హిందాల్కో అల్యూమినియం ఛాసిస్ యూనిట్ రావడం ద్వారా ఆంధ్రప్రదేశ్–తమిళనాడు–కర్ణాటక ఈ మూడు రాష్ట్రాల త్రిభుజం, చైనా వెలుపల ఆపిల్‌కి రెండో అతిపెద్ద ఉత్పత్తి కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఇది దేశానికి టెక్నాలజీ తయారీలో స్వయంప్రతిపత్తిని పెంచుతుంది.ప్రాజెక్ట్ వల్ల రాబోయే నాలుగేళ్లలో 613 ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఈ సంఖ్య పెద్దది కాకపోయినా ఈ ఉద్యోగాలు హై–ఎండ్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉండటం వల్ల వాటి నాణ్యత పెరిగింది. సాధారణ కార్మిక పనులు కాకుండా నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లు, ఇంజనీర్లు ఈ ప్రాజెక్టుకు అవసరం. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి, నైపుణ్య అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.చంద్రబాబు ముందు నుంచి అభివృద్ధి చేయడంలో సిద్ధహస్తుడు. ఆయనకు విజన్ ఉంది. పెట్టుబడిదారులను ఆకర్షించడంలో అందెవేసిన చేయి. హైదరాబాద్ కు ఐటీని తీసుకొచ్చి ఇప్పుడు దేశ జీడీపీలో తెలంగాణను టాప్ స్థానాల్లో నిలిపారంటే అది చంద్రబాబు ఘనతనే. ఇప్పుడు ఏపీకి కూడా వీలైనన్నీ ప్రాజెక్టులు తీసుకొస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాడు. ఏపీ ప్రభుత్వం ఈ హిందాల్కో ప్రాజెక్ట్‌ను ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 2025–30 కింద ఆమోదించబోతోంది. ఇందులో భాగంగా భూ రాయితీలు, పన్ను సడలింపులు వంటి ప్రోత్సాహకాలు ఉంటాయి. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రానిక్స్ దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించడానికి ఇది దోహదం చేస్తుంది. హిందాల్కోతో పాటు, సైరమా ాడూ టెక్నాలజీ కూడా రూ. 1,800 కోట్ల పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ , కాపర్ క్లాడ్ లామినేట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ రెండు ప్రాజెక్టులు కలిపి చూస్తే, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఒక "కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్"గా రూపాంతరం చెందుతోందని స్పష్టమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు ఇది కేవలం ఒక పరిశ్రమ కాకుండా ఒక ప్రతిష్టాత్మకమైన అవకాశంగా నిలుస్తుంది. ఆపిల్ వంటి ప్రపంచ బ్రాండ్ సరఫరా గొలుసులో భాగం కావడం ద్వారా రాష్ట్రానికి ఒక కొత్త గుర్తింపు వస్తుంది. భవిష్యత్తులో లాజిస్టిక్స్, అసెంబ్లీ , ఇతర సపోర్ట్ సర్వీసెస్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కుప్పంలో ప్రారంభమవుతున్న ఈ హిందాల్కో యూనిట్ ఆంధ్రప్రదేశ్‌కి టెక్నాలజీ తయారీ ప్రపంచంలో ఒక బంగారు ద్వారంగా మారనుంది. ఫాక్స్‌కాన్, హిందాల్కో, సైరమా ాడూ వంటి ప్రాజెక్టులు కుప్పాన్ని భవిష్యత్తులో దక్షిణ

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO